విశాఖపట్టణం
సోమవారం 16 జూన్ 2025
jayajayahey. in
సంపుటి : 8 సంచిక : 38
వెల : రూ.5/- పేజీలు : 8
For a pure tomorrow..

# జయ జయహే

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## పొగాకు కొనండి

### పామాయిల్ పై సుంకం తగ్గించండి

### కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో సీఎం చంద్రబాబు

ప్రత్యేక ప్రతినిధి జయజయహే

రాష్ట్ర పర్యటనలో భాగంగా అమరావతికి చేరుకున్న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబుతో ఆయన చర్చించారు. రాష్ట్రంలోని వివిధ వాణిజ్యపరమైన అంశాలను సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు, పామాయిల్ పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గింపును కోరుతూ కేంద్రమంత్రికి వినతి పత్రం అందించారు సీఎం చంద్రబాబు. టొబాకో బోర్డు ద్వారా ఏపీలో పొగాకు కొనుగోళ్లకోసం 150 కోట్లు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. పొగాకు ధరలు తగ్గిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వమే 300 కోట్ల రూపాయలు వెచ్చించి పొగాకు కొనుగోలు జరుపుతుందని కేంద్రమంత్రికి చంద్రబాబు వివరించారు. ఈ మొత్తంలో కేంద్రం 150 కోట్లు భరించాలని కేంద్రమంత్రిని కోరారు. పామాయిల్ ఉత్పత్తికి సరైన ధర రావడంలేదన్న చంద్రబాబు, కేంద్రం పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గించడమే ఇందుకు కారణమని పీయూష్ గోయల్ దృష్టికి తెచ్చారు. దిగుమతి సుంకం తగ్గింపు కేంద్రం నిర్దేశించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యాలకు ప్రతిబంధకంగా మారుతుందని చంద్రబాబు వివరించారు. అక్వా ఎగుమతులపై - మిగతా 2లో



## నేడు విశాఖకు చంద్రబాబు

### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన



ప్రత్యేక ప్రతినిధి జయజయహే

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం విశాఖపట్నం పర్యటన సంధర్బంగా ముందస్తు భద్రతా వాహన శ్రేణి ట్రయల్ రన్ ఆదివారం నిర్వహించారు. విశాఖపట్నం విమానాశ్రయం నుండి ముఖ్యమంత్రి పర్యటించే నోవాటెల్ హెూటల్, ఆర్.కె.బీచ్, ఎ.యు. ఇంజనీరింగు కాలేజీ గ్రౌండ్స్, పి.ఎం.పాలెం ప్రదేశాల మీదుగా భద్రతా వాహన శ్రేణి ని ట్రయల్ రన్ నిర్వహించారు. సిటీ పోలీసు కమీషనరు శంఖబ్రత బాగ్చీ, జాయింటు కలక్టరు మయూర్ అశోక్, డి.సి.పి. లు అజిత, మేరీ ప్రశాంతి, ఆర్.డి.ఒ. శ్రీలేఖ విమానాశ్రయంలో వివిధ శాఖల అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.



## నాన్నా.. మీరే నా స్ఫూర్తి

### ఫాదర్స్ డే సందర్భంగా జగన్ ఎమోషనల్ పోస్ట్

ప్రత్యేక ప్రతినిధి జయజయహే

ఫాదర్స్ డే సందర్భంగా పలువురు రాజకీయ నేతలు తమ తండ్రితో ఉన్న మదుర క్షణాలను స్మరించుకుంటూ ఎక్స్ వేదికగా పోస్ట్‌లు పెడుతున్నారు. వారితో ఆనందంగా ఉన్న ఫోటోలను పంచుకుంటూ తమ తండ్రులపై తమకున్న ప్రేమను తెలియపరుస్తున్నారు. ఇక ఫాదర్స్ డే సందర్భంగా వైసీపీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సైతం తన తండ్రి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని స్మరించుకుంటూ ఎక్స్ వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ చేశారు. నా జీవితంలో మీరు ఎప్పుడూ నాకు స్ఫూర్తిగానే నిలిచారు, మీరే నాకు రోల్ మోడల్, నా ప్రతి అడుగులోనూ మీరే నా స్ఫూర్తి.. హ్యాపీ ఫాదర్స్ డే నాన్నా" అంటూ తన తండ్రితో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేశారు. మరోవైపు చారిత్రాత్మకమైన తన తండ్రి పాదయాత్ర ముగింపు రోజును కూడా తాను గుర్తు చేసుకుంటున్నట్టు ఆయన చేసిన పోస్ట్ - మిగతా 2లో

## ఒకే కుటుంబంలో 12 మందికి తల్లికి వందనం

### ఆనందోత్సాహంలో తల్లితండ్రులు

ప్రత్యేక ప్రతినిధి జయజయహే


తల్లికి వందనం పేరుతో రాష్ట్రంలో తల్లుల్లో ఆనందాన్ని నింపింది ఏపీ సర్కార్. అర్హులందరికీ సూపర్ సిక్స్ లోని తల్లికి వందనం పథకాన్ని అమలు చేసింది. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది అర్హులకు ఒక్కొక్కరికి రూ 13 వేలు చొప్పున బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం అమలు - మిగతా 2లో



## యోగా డే రూట్ మ్యాప్ ఇదే..

### కాళీమాత ఆలయం నుంచి పార్కు హెూటల్ వరకు మెయిన్ ఈవెంట్

### వర్షం పడితే ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానానికి మార్పు




ప్రత్యేక ప్రతినిధి జయజయహే

జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకులకు కాళీమాత ఆలయం నుంచి పార్కు హెూటల్ వరకు ఉండే రెండు కిలో మీటర్ల మేర ప్రాంతం ప్రధాన వేదిక కానుందని, ఒక వేళ వర్షం పడినట్లయితే ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రధాన కార్యక్రమం కొనసాగుతుందని, అధికారులు సంసిద్ధంగా ఉండి పక్కా ఏర్పాట్లు చేయాలని ప్రధాన వేదిక ఇన్చార్చి అధికారి, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. ప్రధాన వేదిక వద్ద ప్రజలతో కలిసి కింది భాగంలోనే దేశ ప్రధాని, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు యోగాసనాలు వేస్తారని తెలిపారు. ప్రధాన వేదిక వద్ద జరిగే ఏర్పాట్లపై ఆయా కంపార్ట్మెంట్ - మిగతా 2లో



## ప్రధాని విశాఖ షెడ్యూల్ ఇదే..

### 20న నగరానికి రాక.. నేవీ గెస్ట్ హౌస్‌లో బస

### 21న యోగా డే లో మోడీ

ప్రత్యేక ప్రతినిధి జయజయహే

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్ 20న విశాఖపట్నం పర్యటనకు రానున్నారు. భువనేశ్వర్ నుంచి ప్రత్యేక విమానంలో చేరుకొని ఆ రోజు రాత్రి తూర్పు నౌకాదళ అతిథిగృహంలో ఆయన బస చేయనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అధికారులు ఇప్పటికే భారీ ఏర్పాట్ల చేస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా మోడీ జూన్ 21న ఉదయం 6.30 గంటల నుంచి 7.45 వరకు విశాఖ ఆర్కే బీచ్‌లో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే యోగా డే సందర్భంగా విశాఖ బీచ్ వేదికగా ఈ వేడుక ఎంతో ఘనంగా నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఉదయం 11.50 గంటలకు దిల్లీకి తిరుగు పయనమవుతారని సమాచారం.

## 20న తెలుగు రాష్ట్రాల్లో బంద్

### మావోయిస్టులు పిలుపు

### ఆపరేషన్ కగార్ కు నిరసన

ప్రత్యేక ప్రతినిధి జయజయహే

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో జూన్ 20వ తేదీన బంద్‌కు మావోయిస్ట్ పార్టీ పిలుపునిచ్చింది. ఆపరేషన్ కగార్‌ని నిరసిస్తూ ఈ బంద్ చేపట్టాలని మావోయిస్ట్ పార్టీ నిర్ణయం తీసుకుంది. మే 21వ తేదీన మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌ని నిరసిస్తూ ఈ బంద్ చేపట్టాలని మావోయిస్టులు భావించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన నంబాల, గౌతమ్, భాస్కర్‌లని పోలీస్ భద్రత బలగాలు జరిపిన ఎన్‌కౌంటర్‌లలో - మిగతా 2లో



## మెగాస్టార్ చిరంజీవి బీజేపీలోకి వస్తారు



### బీజేపీ నేత కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

ప్రత్యేక ప్రతినిధి జయజయహే

తెలంగాణలో తమకు ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అని కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. నేడు తన పుట్టినరోజు సందర్భంగా మీడియాతో ఆదివారం చిట్ చాట్ లో కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను పిలిస్తే టాలీవుడ్ నటుడు చిరంజీవి కచ్చితంగా బిజెపిలో చేరతారని తన మనసులో మాట బయటపెట్టారు. సినీ ఇండస్ట్రీలో పలువురితో బిజెపికి సత్సంబంధాలు ఉన్నా యని.. కొందరు తమ పార్టీలో చేరి కేంద్ర మంత్రులు సైతం అయ్యారని గుర్తు చేశారు. మరికొందరు పార్టీలో చేరి విమర్శలు చేసి వెళ్లిపోయారని చెప్పారు. బిజెపి, కాంగ్రెస్ ఒకటేనని ఎవడో పనికిమాలిన వాడు చేసిన వ్యాఖ్యలకు నేను సమాధానం చెప్పాలా అంటూ కిషన్ రెడ్డి మండిపడ్డారు. కుటుంబ పాలన, అవినీతి రాజకీయాలకు బిజెపి ఎప్పుడు వ్యతిరేకమేనని స్పష్టం చేశారు. త్వరలో తెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఇస్తున్న నిధులను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతామన్నారు.

ఈటలకు ఆ నిబంధన వర్తించదు..

టిఆర్ఎస్ లో తర్వాత అధ్యక్షుడు ఎవరో అందరికీ తెలుసు. ఆ పార్టీలో డైనింగ్ టేబుల్ మీద నిర్ణయాలు జరుగుతాయి. బిజెపిలో అలాంటి పరిస్థితి ఎన్నటికీ ఉండదు. బిజెపిలో బీసీలకు ప్రాధాన్యం కల్పించాము. 50 శాతం బిజెపి మండల అధ్యక్షులుగా బీసీలు ఉన్నారు. స్థానిక ఎన్నికలు పూర్తయ్యాక మరోసారి - మిగతా 2లో

## 20న తెలుగు రాష్ట్రాల్లో బంద్

-మొదటిపేజీ తరువాయి

కోల్పోయామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు మావోయిస్ట్ పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఆదివారం లేఖ విడుదల చేశారు. కాగా, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి మావోయిస్టులని పూర్తిగా నిర్మూలిస్తామని హెచ్చరించారు. ఇందులో భాగంగానే ఆపరేషన్ కగార్ ద్వారా మావోయిస్టులపై చర్యలు చేపట్టారు. పోలీసు భద్రత బలగాలు ఎక్కడికక్కడ మావోయిస్టులను అడ్డుకుంటున్నారు. ఇటీవల చత్తీస్‌గడ్, తెలంగాణ, ఏపీ సరిహద్దు ప్రాంతాల్లో వరుసగా ఎన్‌కౌంటర్లు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్లలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు మృతిచెందారు. కీలక నేతలను కోల్పోవడంతో మావోయిస్టు పార్టీ క్రమంగా పట్టు కోల్పోతుంది. ఇదివరకే భారతదేశ వ్యాప్తంగా మావోయిస్ట్ పార్టీ నేతలు బంద్ చేపట్టారు. మరోసారి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో బంద్ చేపట్టి తమ పట్టు నిలుపుకోవాలని మావోయిస్టులు భావిస్తున్నారు. ఇందులో భాగంగనే జూన్ 20వ తేదీన బంద్‌కు మావోయిస్ట్ పార్టీ పిలుపునిచ్చింది. అయితే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను తీవ్రంగా ఖండించారు. ఇప్పటివరకు శాంతి చర్చలపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## మెగాస్టార్ చిరంజీవి బీజేపీలోకి వస్తారు

-మొదటిపేజీ తరువాయి

ప్రజల్లోకి వెళతాం. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి చేపట్టాలంటే రెండుసార్లు క్రియాశీల సభ్యుడు అయి ఉండాలి. కానీ ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచిన ఈటెల రాజేందర్ కు ఆ నిబంధన వర్తించదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం దృష్టిలో ఉంచుకొని పథకాలు అమలు చేయాలని, ఉచితలకు బిజెపి ఎప్పుడు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తెలంగాణలో పసుపు బోర్డు, జహీరాబాద్ లో ఇండస్ట్రియల్ పార్క్, వరంగల్ కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తెచ్చింది తామే అన్నారు. ఏపీ రాజధాని అమరావతికి సైతం విభజన చట్టంలో పేర్కొన్న ప్రకారం కేంద్రం నిధులు అందించి సహకరిస్తుందన్నారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ జాతీయ నేతగా ఎదగాలని చూస్తున్నారు. కానీ తెలంగాణలో ఏ పార్టీ అధికారంలో ఉంటే వారితో కలిసి పనిచేసే పార్టీ ఎంఐఎం అని ఎద్దేవా చేశారు కిషన్ రెడ్డి. అసదుద్దీన్ తీరు నచ్చక ముస్లిం నేతలు ఆయనను పిట్టలదొర అని అంటారని తెలిపారు. తమ వల్లే రాష్ట్రం వచ్చిందని కాంగ్రెస్ చెబితే ఈడ్చి తన్నాలి. తెలంగాణ కోసం ఎంతో చేసిన పార్టీ తమదేనని, కేంద్రం నిధులు ఇచ్చి సహకరిస్తుందని తెలిపారు. చిరంజీవి సోదరుడు, పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎంగా సేవలు అందిస్తున్నారు. జనసేన అధినేత ప్రధాని మోదీకి అత్యంత ఆప్తుడిగా మారిపోయారు. దక్షిణాది బీజేపీ రాజకీయాలకు వీలుచిక్కినప్పుడల్లా తన వంతు సహకారం అందిస్తున్నారు. కిషన్ రెడ్డి అన్నట్లుగా నిజంగానే చిరంజీవి బీజేపీలో చేరతారా అనే చర్చ మొదలైంది. గతంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించి లక్ పరీక్షించుకున్నారు. అది బెడిసి కొట్టడంతో తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశారు. రాజ్యసభకు పంపించడంతో పాటు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ బాధ్యతలు అప్పగించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రాజకీయాల నుంచి వైదొలిగిన చిరంజీవి మళ్లీ అటువైపు రానని గతంలోనే స్పష్టం చేశారు. సినిమాలే తనకు జీవితమన్నారు.

# ఆ ఎడిటర్లు అప్పుడు ఏమయ్యారు

**ఇప్పుడు రౌండ్ టేబుల్ మీటింగ్లు పెట్టడం ఏమిటి**

**మాజీ మంత్రి యనమల ఆగ్రహం**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా భావ ప్రకటనా స్వేచ్ఛపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడంపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. సీనియర్ సంపాదకులమంటూ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న పలువురిపై ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో మీడియా స్వేచ్ఛను హరించినప్పుడు సోకాల్డ్ సీనియర్ సంపాదకులు నిద్రపోయారా.. అంటూ ప్రశ్నించారు. ఇష్టం వచ్చినట్టు మాట్లాడ్డం, అవమానాలకు గురి చేసే వ్యాఖ్యలు, వ్యక్తిత్వ హననం వంటివి భావ ప్రకటనా స్వేచ్ఛ పరిధిలోకి రావని అన్నారు. రూల్ ఆఫ్ లా సాక్షి యాజమాన్యానికి, సాక్షిలో పని చేసే సిబ్బందికి వర్తించదా.. అని యనమల రామకృష్ణుడు ప్రశ్నించారు. వైఎస్ పాలనలో, జగన్ హయాంలో మీడియా వాచ్ పేరుతో నాటి ప్రభుత్వాలు నల్ల చట్టాలు తీసుకురాలేదా అని నిలదీశారు. నాడు భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగినట్టు కాదా అన్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి సహా ఇంకొన్ని టీవీ ఛానెళ్లను నాటి ప్రభుత్వాలు కంట్రోల్ చేసే ప్రయత్నం చేయలేదా.. నాటి ప్రభుత్వాల తీరు భావ ప్రకటనా స్వేచ్ఛకు.. ఆర్టికల్ 19(1)కు విరుద్ధంగా లేదా.. రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న సోకాల్డ్ సంపాదకులు నాడు నిద్ర పోయారా.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు విరుద్ధంగా నాటి ప్రభుత్వాలు వ్యవహరిస్తే నాడు ఎందుకు తప్పు పట్టలేదని అన్నారు. అధికారం కొల్పోయిన తర్వాత కూడా సాక్షి పత్రిక, ఆ ఛానెల్ ప్రజా ప్రతినిధులను అవమానించేలా దుష్ప్రచారం చేస్తూనే ఉన్నాయని, సాక్షి మీడియా తన దుష్ప్రచారంతో పరిపాలనకు అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తూనే ఉందని యనమల రామకృష్ణుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాగా మాజీ సీఎం జగన్ అక్రమ ఆస్తులను ఇడుపులపాయలోని బంకర్లలోనే దాచిపెట్టారని యనమల రామకృష్ణుడు ఆరోపించారు. వారం రోజుల క్రితం కాకినాడ జిల్లా, తుని మండలం, తేటగుంట టీడీపీ క్యాంపు కార్యాలయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వెన్నుపోటు దినం అంటూ జగన్ తన అవినీతి పత్రికను అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై విషం కక్కే ప్రయత్నం చేస్తున్నారని, జగన్ కుట్రలను కూటమి నేతలు తిప్పికొట్టాలని పిలుపిచ్చారు. వెన్నుపోటు పొడవటం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని.. తల్లి, చెల్లిని రోడ్డుపైకి ఈడ్చారని, బాబాయి వివేకా హత్యతో జగన్ నేర చరిత్ర ప్రజలందరికీ తెలిసిందేనని అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారని, పేదలకు కూటమి ప్రభుత్వం పక్కా ఇళ్లు నిర్మిస్తుంటే జగన్‌కు కడుపు మంట ఎందుకని యనమల ప్రశ్నించారు.

# బీఆర్ఎస్ నేతలపై పెట్టే కేసుల ఎఫ్ఐఆర్‌లు..

# గాంధీ భవన్‌లో రెడీ అవుతున్నాయి



బీఆర్ఎస్ నేతలపై పెట్టే కేసుల ఎఫ్ఐఆర్‌లు గాంధీభవన్‌లోనే రెడీ అవుతున్నాయని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో సీక్రెట్ ఎఫ్ఐఆర్‌లు తయారవుతున్నాయని.. వాట్సాప్‌లో స్టేటస్ పెట్టినా కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులపై పెడుతున్న అక్రమ కేసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులపై పెడుతున్న కేసులన్నీ తప్పుడు కేసులే అని ఒక మాజీ పోలీసు అధికారిగా చెబుతున్నానని స్పష్టం చేశారు. . కొణతం దిలీప్‌పై ఆదిలాబాద్ జిల్లాలో అక్మ కేసులు పెట్టారని.. ఆయన్ను నిర్మల్ పోలీసులు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. నిర్మల్ కోర్టు మెజిస్ట్రేట్ దిలీప్‌కు బెయిల్ ఇస్తే వెంటనే కడెం పోలీసులు వచ్చారని పేర్కొన్నారు. ఇదెక్కడి ఆటవిక న్యాయమని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో సీక్రెట్ ఎఫ్ఐఆర్‌లు అవుతున్నాయని మండిపడ్డారు. వాట్సాప్‌లో స్టేటస్‌లు పెట్టినా కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్త్ సిటీ పేరుతో రేవంత్ రెడ్డి ఫోర్ బ్రదర్స్ సిటీ అంటున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రూ.200 కోట్లతో అందాల పోటీలు పెట్టి తెలంగాణకు తలవంపులు తీసుకొచ్చారని మండిపడ్డారు. ఇంగ్లండ్‌కు చెందిన మ్యాగీ మిల్లా అనే మిస్ వరల్డ్ కంటెస్టెంట్ తనకు అవమానం జరిగిందని పోటీ నుంచి తప్పుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ నేతలు అసభ్యంగా ప్రవర్తించడంతో మ్యాగీ మిల్లా అందాల పోటీ నుంచి తప్పుకున్నారని పేర్కొన్నారు. స్ ఇంగ్లండ్ మాగీ మిల్లాకు తెలంగాణ ప్రజల తరపున కేటీఆర్ క్షమాపణ చెప్పారని గుర్తుచేశారు. కేటీఆర్ అమెరికా వెళ్లి తెలంగాణ గురించి మాట్లాతున్నందుకు, చెన్నై వెళ్లి దక్షిణ భారత దేశానికి జరుగుతున్న అన్యాయంపై మాట్లాడుతున్నందుకు కేసులు పెడుతున్నారా అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కార్ రేస్ పై అసెంబ్లీలో చర్చ ఎందుకు పెట్టలేదని రేవంత్ రెడ్డిని నిలదీశారు. కేటీఆర్ లై డిటెక్టర్ టెస్ట్ కు సిద్ధమని అంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో అసలు నిందితుడు రేవంత్ రెడ్డి అని కేసు పెట్టాను %ొ%.కానీ నాకు తెలియకుండానే పోలీసులు కేసును క్లోజ్ చేశారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సీఎం కాబట్టి కేసు పెట్టలేదని పోలీసులు అంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం, ఇంకొకరికి ఇంకో న్యాయం చట్టంలో ఉందా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సోదరుల దౌర్జన్యంతో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నారని.. అతనిపై చర్యలేవని నిలదీశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే లై డిక్టేటర్ టెస్ట్ కు, బహిరంగ విచారణకు రావాలని సవాలు విసిరారు. కేటీఆర్‌కు ఇచ్చిన నోటీసులను వెంటనే విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో కేటీఆర్‌పై పెట్టిన కేసులపై న్యాయస్థానాలను తప్పకుండా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.

# నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.. ఈ నెలాఖరులోగా స్థానికఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని పేర్కొన్నారు. సోమవారం కేబినెట్‌లో చర్చించాక ఎన్నికల తేదీపై స్పష్టత వస్తుందని మంత్రి పొంగులేటి వివరించారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల అనంతరం.. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొంగులేటి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని.. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. గెలిచే అవకాశాలున్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామని స్పష్టంచేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమావేశం నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి%ొ% ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడారు. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ వస్తుందని పేర్కొన్నారు. నాయకులు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని పొంగులేటి పేర్కొన్నారు. రాబోవు వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట మొదలుకోని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల ఆవశ్యకతను ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేనని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు%ొ% వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులే చూసుకోవాలన్నారు. రాబోయే వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట నుంచి ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. సన్నాలకు రైతు బోనస్ వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు.

## నాన్నా.. మీరే నా స్ఫూర్తి

-మొదటిపేజీ తరువాయి

రాసుకొచ్చారు. తన తండ్రిని స్మరించుకుంటూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన పోస్ట్‌ను సోషల్ మీడియాలో అభిమానులు, పార్టీ కార్యకర్తలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సైతం షేర్ చేసుకుంటూ డాక్టర్ వైఎస్ఆర్ చేసిన సేవలను గుర్తుచేసుకుంటున్నారు.

## పొగాకు కొనండి

-మొదటిపేజీ తరువాయి

అమెరికా విధించిన సుంకాల విషయంలో చర్చలు జరిపి రైతులకు మేలుజరిగేలా చూడాలని కోరారు. మ్యాంగో పల్ప్ పై జీఎస్టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించాలని కేంద్రమంత్రిని కోరారు. అటు పొగాకు రైతులు పొగాకు మద్దతు ధర పెంపుపై భారీ ఆశలు పెట్టుకున్నారు. రైతుల సమస్యలు, వాణిజ్య పంటల ఎగుమతులు ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నారన్నదానిపై ఆసక్తి నెలకొంది. గుంటూరులోని పొగాకు బోర్డు అధికారులతో జరుగుతున్న భేటీలో ఈ విషయంపై కూడా కేంద్రమంత్రి ఒక ప్రకటన చేస్తారని రైతులు భరోసాతో ఉన్నారు. రాష్ట్రంలోని పొగాకు రైతుల సమస్యలు, దిగుబడులు, మద్దతు ధరలు, మార్కెట్ పరిస్థితులు, ఎగుమతులు వంటి అంశాలపై అధికారులు, టొబాకో బోర్డు స్టేక్ హెూల్డర్స్‌తో కలసి కేంద్రమంత్రి సమీక్షిస్తున్నారు. ఈ విషయంలో మంత్రి కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది.

## యోగా డే రూట్ మ్యాప్ ఇదే..

-మొదటిపేజీ తరువాయి

ఇన్చార్జి అధికారులు, ఇతర అధికారులతో కలిసి ఆదివారం సాయంత్రం వీఎంఆర్డీఏ 9వ ఫ్లోర్ లో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తాగునీరు, ఆహారం, టీ షర్టులు, యోగా మ్యాట్ల పంపిణీ, క్యూఆర్ కోడ్ ద్వారా లెక్కింపు, వైద్య సదుపాయాల కల్పన, రూట్ మ్యాపులు, వాలంటీర్ల సేవలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ కమిషనర్ మాట్లాడుతూ బీచ్ రోడ్లో రెండు కిలో మీటర్లు సాగే కార్యక్రమంలో 12 కంపార్ట్మెంట్లు ఉంటాయని, ప్రతి కంపార్మెంట్లో వెయ్యి మంది చొప్పున ఉంటారని, బీచ్ రోడ్లో వేసే అదనపు కంపార్ట్‌ంట్లతో కలిసి 15వేల పైచిలుకు ప్రజలు భాగస్వామ్యం అవుతారని పేర్కొన్నారు. కంపార్ట్మెంట్ ఇన్చార్జులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందించాలని, కనీస వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రధాన వేదిక తర్వాత సీ1 కంపార్ట్మెంట్ ప్రారంభమవుతుందని, పార్కు హెూటల్ వరకు మొత్తం 12 కంపార్ట్మెంట్లు ఉంటాయని, సీ6 వరకు ఉండే కంపార్ట్మెంట్లలో 9వేల మంది ఇండియన్ నేవీ, కోస్ట్ గార్డు సిబ్బందితో పాటు, ఇంటర్నేషనల్ యోగా స్టూడెంట్స్, యోగా అసోసియేషన్ సభ్యులు, వివిధ స్థాయిల్లో యోగా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు పాల్గొంటారని స్పష్టం చేశారు. అలాగే సీ7 కంపార్ట్మెంటు నుంచి సీ12 వరకు గల కంపార్ట్మెంట్లలో సమీపంలోని నివాసితులు భాగస్వామ్యం అవుతారన్నారు. ప్రతి కంపార్ట్మెంట్కు గజిటెడ్ ర్యాంకు అధికారి ఇన్చార్జిగా వ్యవహరిస్తారని, బృందంలో తాగునీటి, శానిటేషన్, ఆహారం, వైద్య సిబ్బందితో పాటు, పోలీసులు, ఒక్కో కంపార్మెంట్లో 10 మంది వాలంటీర్లు ఉంటారని, వారి సేవలను సంపూర్ణంగా వినియోగించుకొని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని చెప్పారు. ముందుగానే మ్యాటీలు వేసేయాలని ఊడిపోకుండా వాటికి స్టిక్కర్ అంటించాలన్నారు. అవసరమైన మేరకు తాగునీరు, ఆహారం ప్యాకెట్లు ఉంచుకోవాలని, కార్యక్రమం ముగిసిన తర్వాత మాత్రమే ఆహారం అందించాలని సూచించారు. ప్రజలు కంపార్ట్మెంట్లోకి చేరుకున్న తర్వాత టీషర్టు, క్యూఆర్ కోడ్ అందజేయాలని, సాంకతిక సాయంతో గిన్నీస్ బుక్ వాళ్లు లెక్కింపు ప్రక్రియ చేపడతారని తెలిపారు. ప్రతి రెండు లేదా మూడు కంపార్ట్మెంట్లకు అనుబంధంగా 20 బెడ్లతో కూడిన వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రధాన వేదిక వద్ద పాల్గొనే వారి అవసరాలకు తగిన విధంగా 1400 టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నామని, వాటి నిర్వహణ సరిగ్గా చూసుకోవాలని ఆదేశించారు. ఒక వేళ వర్షం వస్తే ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో యోగా వేడుకలు జరిగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరుగుతున్నాయని, అక్కడ 25వేల మంది భాగస్వామ్యం అవుతారని, అక్కడ కూడా ఆయా ఇన్చార్జులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రీన్ రూమ్ ఇన్చార్జులు అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాగర తీరంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. మెయిన్ వెన్యూ, రిసెప్షన్ సెంటర్లు, కంట్రోల్ రూమ్ల వద్ద ఎస్పీజీ అధికారుల ఆదేశాల మేరకు అందరూ వ్యవహరించాల్సి ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు.

**వీఎంఆర్డీఏ నుంచి కంపార్ట్మెంట్లకు వీఐపీలు**

కాళీమాత ఆలయం నుంచి పార్కు హెూటల్ వరకు రెండు కిలోమీటర్ల మేర జరిగే ప్రధాన కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే వీఐపీలు వారి వాహనాల్లో వీఎంఆర్డీఏ డెక్, ఏయూ ఫుట్ బాల్ మైదానంలోని పార్కింగు ప్రాంతాలకు చేరుకుంటారని, వారిని అక్కడ నుంచి ప్రత్యేక వాహనాల ద్వారా ఏపీఐఐసీ మైదానానికి తీసుకెళ్లాలని, అక్కడ నుంచి ఆయా కంపార్ట్మెంట్లకు చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వీఐపీలంతా వీఎంఆర్డీఏకు 4.30 గంటలకు చేరుకుంటారని, వారిని 5.40 గంటల లోపు కంపార్ట్మెంట్లకు చేర్చాలని అధికారులకు నిర్దేశించారు. కార్యక్రమ నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయం వ్యవహరించి విజయవంతం చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. సమావేశంలో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, కంపార్ట్మెంట్ల ఇన్చార్జి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో 12 మందికి తల్లికి వందనం

-మొదటిపేజీ తరువాయి

చేస్తామని చెప్పిన మాట మేరకే నగదు జమ చేసింది. విద్యా సంవత్సరం ప్రారంభం రోజే పథకాన్ని అమలు చేసి ఊహించని సహాయం పేద కుటుంబాలకు చేసింది. ఇలా రాష్ట్రంలోని అమ్మల కళ్ళల్లో ఆనందం నింపిన ప్రభుత్వం అన్నమయ్య జిల్లా లోని ఒక ఉమ్మడి కుటుంబంలో 12 మంది పిల్లలను తల్లికి వందనం పథకానికి అర్హులుగా గుర్తించింది. కలకడకు చెందిన హసీనుల్లాకు నలుగురు కొడుకులు కాగా ఉమ్మడి కుటుంబంలో ఉన్న నలుగురు తల్లుల సంతానం 12 మందికి తల్లికి వందనం డబ్బులు జమ చేసింది. 12 మంది పిల్లలకు గాను మొత్తం రూ.1.56 లక్షల నగదు బదిలీ చేసింది. కలకడకు చెందిన టి.నసీన్, బి.ముంతాజ్, ఇరానీ, ఆసియా అనే తల్లుల అకౌంట్ లలో నగదు జమ అయింది. దీంతో ఆ కుటుంబంలో ఆనందానికి హద్దుల్లేకుండా పోయింది. పేదరిక కుటుంబానికి ఒకేసారి తల్లికి వందనం పేరుతో ఒకే ఇంటిలో 12 మందికి రూ.1.56లక్షలు రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు కుటుంబ సభ్యులు. ఇదిలా ఉండగా కలకడ మండలంలోనే తల్లికి వందనం పథకం కింద పెద్ద మొత్తంలో నగదు జమ అయిన కుటుంబంగా నిలబడింది. ఈ విషయాన్ని %శ% లోనూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొనడం విశేషం. ఎంత మంది పిల్లలు ఉంటే అంత ఆదాయం జనాభాను పెంచండి పిలల్ని కనండని సీఎం చెప్పినట్లు కలకడ లో ఒక కుటుంబానికి తల్లికి వందనం పథకం ఊహించని ఆదాయాన్ని సమకూర్చింది.

## కోరుట్లలో విషాదం.. విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి.. ఆరుగురికి గాయాలు

**జగిత్యాల:** కోరుట్లలో విషాదం చోటు చేసుకుంది. వినాయక విగ్రహాలు తరలిస్తుండగా ఇద్దరు యువకులు మృతి చెందారు. మరో ఆరుగురికి తీవ్రగాయాలయ్యాయి. బాధితుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ దుర్ఘటనలో మృతులు బంటిసాయి,వినోద్‌లుగా గుర్తించారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. బాలాజీ కళా ఆర్ట్స్ విగ్రహాల తయారి యజమాని అల్వాల వినోద్, బంటి సాయి అనే ఇద్దరు యువకులు కోరుట్ల పట్టణం శివారులోని వినాయక విగ్రహాల తయారు చేస్తున్నారు. అయితే, ఆదివారం షెడ్డులో ఉంచిన విగ్రహాలు తడిగా ఉండటంతో ఎండలో ఆరబెట్టేందుకు పక్కనే ఉన్న మరో షెడ్డుకు తరలించే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో కొండ్రికర్ల నుండి వచ్చే 133/11 కేవీ విద్యుత్ వైర్లకు 13అడుగుల వినాయక విగ్రహం తగిలింది. దీంతో ఆరు నుంచి తొమ్మిదిమందికి విద్యుత్ షాక్ తగిలింది. విద్యుత్ షాక్‌తో విలవిల్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలారు.

# ఆత్మరక్షణ కోసమే ప్రతిదాడులు

**ఇంటర్నెట్‌డెస్క్:** అణుస్థావరాలే లక్ష్యంగా గగనతల దాడులకు దిగిన ఇజ్రాయెల్‌పై అంతే స్థాయిలో ప్రతిదాడి చేసిన ఇరాన్ కీలక ప్రకటన చేసింది. కేవలం ఆత్మరక్షణ కోసమే 'టెల్ అవీవ్'పై దాడి చేయాల్సి వచ్చిందని పేర్కొంది. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై ఇజ్రాయెల్ సైనిక చర్యను నిలిపివేస్తే.. తాము కూడా దాడులు ఆపేస్తామని ప్రకటించింది. ఈమేరకు ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాక్చీ వెల్లడించారు. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం వరకు వందల సంఖ్యలో క్షిపణులను ఇరాన్ ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో సుమారు 10 మంది మృతి చెందగా.. 200 మంది వరకు గాయపడినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. పరిస్థితులు డిమాండ్ చేస్తే తప్ప ఇజ్రాయెల్‌తో వివాదాన్ని పొరుగుదేశాలకు విస్తరించాలని ఇరాన్ భావించడం లేదని అబ్బాస్ అరాక్చీపేర్కొన్నారు. మరోవైపు టెహ్రాన్ అణ్వాయుధాలు తయారు చేస్తే తమకు ముప్పు ఉందని, దానిని అడ్డుకునేందుకే అణు స్థావరాలపై దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ వాదిస్తోంది. వాటిని సమూలంగా నేలమట్టం చేసేంత వరకు దాడులు కొనసాగిస్తామని చెబుతోంది. ఈ నేపథ్యంలో అబ్బాస్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.



### ఇజ్రాయెల్‌ది వ్యూహాత్మక తప్పిదం

ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రమైన 'ది సౌత్ పార్స్ క్షేత్రం' ఇజ్రాయెల్ దాడి చేయడంపై అబ్బాస్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ క్షేత్రాన్ని ఖతార్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్లు చెప్పిన ఆయన.. ఇజ్రాయెల్ దుందుడుకు చర్యకు ఇదో ఉదాహరణ అని అన్నారు. యుద్ధాన్ని విస్తరించాలన్న కాంక్షతోనే ఇలాంటి ప్రమాదకర చర్యకు పాల్పడిందని వ్యాఖ్యానించారు. "వివాదాన్ని పర్షియన్ గల్ఫ్ వరకు లాగడం ఓ వ్యూహాత్మక తప్పిదం, యుద్ధాన్ని ఇరానియన్ భూభాగం దాటి విస్తరించాలనే ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది" అని అబ్బాస్ అన్నారు.

### డేంజర్ లైన్ దాటేసింది

అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఇరాన్‌లోని అణుస్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ ఇప్పటికే డేంజర్ లైన్ దాటేసిందని అబ్బాస్ అన్నారు. ఇరాన్–అమెరికా మధ్య అణు చర్చలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ తరహా పరిస్థితులు ఎదురుకాకపోతే అమెరికాతో అణు ఒప్పందానికి మార్గం తెరిచే ఉండేదని అన్నారు. ఇజ్రాయెల్ దాడులకు అమెరికా మద్దతిస్తున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, అగ్రరాజ్యం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోతే ఇజ్రాయెల్ తమపై దాడి చేసి ఉండేది కాదని తెలిపారు. తన తప్పు లేదని అమెరికా నిరూపించుకోవాలంటే ఇజ్రాయెల్ దాడులను బహిరంగంగా ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా టెల్ అవీవ్ చేస్తున్న దాడులపై ఐక్యరాజ్యసమితి ఉదాసీనత చూపిస్తోందని ఆరోపించారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిన ఇజ్రాయెల్‌ను కాదని, పాశ్చాత్య దేశాలు ఇరాన్‌ను తప్పుబడుతున్నాయని అన్నారు.

# దొరికిన మాజీ సీఎం విజయ్ రూపానీ భౌతికఖాయం

**గాంధీ నగర్:** భారత విమానయాన రంగంలో అత్యంత ఘోర విషాదం నింపిన అహ్మదాబాద్ ఎయిరిండియా బోయింగ్ 787–8 డ్రీమ్ లైనర్ విమాన ప్రమాద మృతులు వివరాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఆదివారం ఒంటిగంట సమయంలో గుజరాత్ బీజేపీ సీనియర్ నేత మాజీ సీఎం విజయ్ రుపానీ భౌతికకాయాన్ని వైద్యులు గుర్తించారు. కుటుంబ సభ్యుల నుంచి సేకరించిన డీఎన్ఏ ఆధారంగా రూపానీ భౌతికకాయాన్ని గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం భౌతికకాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందించే ఏర్పాట్లు ముమ్మరం చేశారు. రాజ్ కోట్‌లో రూపానీ అంత్యక్రియలు జరగనున్నాయి. జూన్ 12న సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి టేకాఫ్ అయిన %ూ×%171 బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే కూలిపోయింది. అందులో ఉన్న 242 మందిలో 241 మంది మరణించారు. మృతుల్లో 68 ఏళ్ల రూపానీ ఉన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొద్ది సెకన్లలోని కూలిపోయింది. విమానాశ్రయ రన్‌వే నుండి కేవలం ఒక కిలోమీటరు దూరంలో ఉన్న మేఘానీ నగరం ప్రాంతంలోని బీజే మెడికల్ కాలేజీ క్యాంపస్ భవనంపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో విమానంలో ప్రయాణికులు సహా, మెడికల్ కాలేజీలో భోజనం చేస్తున్న వైద్య విద్యార్థులు, డాక్టర్లు, క్యాంటిన్‌లో పనిచేస్తున్న సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.



# ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు.. భారతీయులకు అడ్వైజరీ

**ఇంటర్నెట్ డెస్క్:** ఇజ్రాయెల్– ఇరాన్ మధ్య దాడులతో పశ్చిమాసియాలో మరోసారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌లోని భారతీయులకు అక్కడి మన రాయబార కార్యాలయం పలు సూచనలు జారీ చేసింది. దేశంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా.. ఎవరూ భయాందోళనకు గురికావొద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. అదేవిధంగా టెహ్రాన్‌లోని దేశ రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని సూచించింది. "ఇరాన్‌లోని భారత పౌరులు, భారత సంతతి వ్యక్తులు అప్రమత్తంగా వ్యవహరించాలి. అనవసర ప్రయాణాలు మానుకోవాలి. రాయబార కార్యాలయం సోషల్ మీడియా ఖాతాలను అనుసరించాలి. స్థానిక అధికారులు సూచించిన భద్రతా నిబంధనలు పాటించాలి" అని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా తెలిపింది. ఓ గూగుల్ ఫాంను పోస్ట్ చేసి.. భారత పౌరులు తమ వివరాలను పొందుపర్చాలని సూచించింది. స్థానిక పరిస్థితులపై తాజా వివరాల కోసం ఓ టెలిగ్రామ్ లింక్‌ను షేర్ చేసింది. అదేవిధంగా హెల్ప్‌లైన్ నంబర్లను పోస్ట్ చేసింది. ఇరాన్‌లోని అణు, ఆయుధ, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ శుక్రవారం భీకర దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో టెహ్రాన్ సైతం ప్రతీకార దాడులకు దిగింది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని, క్షిపణి వ్యవస్థలను సమూలంగా నిర్మూలించడమే తమ ధ్యేయమని నెతన్యాహు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ ప్రయత్నంలో ఇది ఆరంభం మాత్రమేనని, మరిన్ని వైమానిక, క్షిపణి దాడులు చేపడతామని చెప్పారు. ఈ క్రమంలోనే ఇరాన్ ఆయుధ తయారీ కర్మాగారాల సమీపంలో నివసించే పౌరులు తక్షణమే ఆ ప్రదేశాలను ఖాళీ చేయాలని ఐడీఎఫ్ కోరింది.



# వీరంతా మృత్యువును తప్పించుకున్నారిలా..

**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం చరిత్రలో పెను విషాదంగా నిలిచిపోనుంది. ఈ ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న మొత్తం 242 మంది ప్రయాణికులలో 241 మంది మృతి చెందారు. విశ్వాస్ రమేష్ అనే ప్రయాణికుడు మాత్రం ప్రమాదం నుంచి బయటపడ్డారు. అయితే తల్లి మాట కారణంగా యమన్ వ్యాస్, సరైన పత్రాలు లేక జామిని, ప్రియా పటేల్, ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి భూమి చౌహాన్ ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ప్రమాదం జరిగిన జూన్ 12న గుజరాత్‌కు చెందిన యమన్ వ్యాస్ అదే విమానంలో ఎక్కేందుకు ఇంటి నుంచి బయలుదేరారు. కుమారునికి వీడ్కోలు పలికే సమయంలో వ్యాస్ తల్లి భావోద్వేగానికి లోనయ్యింది. 'కొన్ని రోజులు ఇక్కడే ఉండవచ్చు కదా' అని అడిగింది. అంతే తల్లి ప్రేమకు తలొగ్గిన వ్యాస్ వెంటనే తన విమాన టికెట్‌ను రద్దు చేసుకున్నాడు. ఈ విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకెన్లకే నేల కూలింది. విమాన ప్రమాదం వార్త వినగానే యమన్ దిగ్భ్రాంతికి లోనయ్యారు. తన తల్లే తనను కాపాడిందని ఆయన మీడియాకు తెలిపారు. యమన్ వ్యాస్ కొన్నేళ్లుగా యూకేలో పనిచేస్తున్నారు. రెండేళ్ల తర్వాత వడోదర వచ్చారు. తన కుటుంబంతో కొన్ని రోజులు ఉన్నాక, తిరిగి లండన్‌కు బయలుదేరారు. అయితే అతని తల్లి పట్టుబట్టడంతో తన ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు. దీంతో ఆయన విమాన ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అహ్మదాబాద్‌లోని చంద్లోడియాకు చెందిన జామిని, ప్రియా పటేల్ కూడా ప్రమాదం నుంచి బయటపడ్డారు. వీరు తమ స్నేహితుని ఆహ్వానం మేరకు ఎయిర్ ఇండియా బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ విమానంలో లండన్ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. వీరు విజిటర్ వీసాపై ప్రయాణానికి బయలుదేరారు. అయితే వీరి దగ్గర కొన్ని పత్రాలు లేని?? కారణంగా, విమానం ఎక్కేందుకు అనుమతి లభించలేదు. దీంతో నిరాశగా ఇంటికి తిరుగుముఖం పట్టారు. ఇంతలో విమాన ప్రమాదం గురించి వారికి తెలిసింది. ఇదేవిధంగా భారత్‌కు వచ్చిన బ్రిటన్ నివాసి భూమి చౌహాన్ అహ్మదాబాద్‌లో భారీ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. దీంతో ఆమె విమానాశ్రయానికి చేరుకోవడంలో ఆలస్యమైంది. దీంతో ఆమె విమానం ఎక్కలేకపోయారు.



## పుణెలో ఘోర ప్రమాదం



ఇంటర్నెట్ డెస్క్: పుణెలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న ఓ వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో అనేక మంది పర్యటకులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం. మిగతావారి కోసం గాలింపు కొనసాగుతోంది. పుణె జిల్లాలోని ఇంద్రాయణి నదిపై కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఆదివారం పర్యటకులు పోటెత్తారు. అక్కడున్న ఇనుప వంతెనపై అనేక మంది వచ్చి నిలబడిన క్రమంలోనే కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అనేక మంది నదిలో కొట్టుకుపోయారు. వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. పలువురిని రక్షించినప్పటికీ.. అనేక మంది జాడ తెలియరాలేదు. ఇంద్రాయణి నదిపై ఈ ఇనుప వంతెనను 30 ఏళ్ల క్రితం నిర్మించినట్లు స్థానిక ఎమ్మెల్యే వెల్లడించారు. ఇది కేవలం కాలినడక మార్గమే. ప్రమాద సమయంలో వంతెనపై దాదాపు 100 మంది ఉన్నారని, అందులో అనేక మంది ఒడ్డుకు చేరుకున్నప్పటికీ పలువురు గల్లంతయ్యారని చెప్పారు. ఇదిలాఉంటే, మహారాష్ట్రలో అనేక ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పుణెతోపాటు, పింప్రీ చించ్వాడ్ ప్రాంతాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## నా భార్యకింకా తెలియదు..!



**అహ్మదాబాద్:** ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానం బీజే మెడికల్ కాలేజీ ప్రాంగణంలో ఓ టీ స్టాల్ వెనక కూలింది. ఆ టీ కొట్టు నడిపే సీతాబెన్ అనే మహిళ ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకుంది. కాలిన గాయాలతో బతికి బయటపడింది. చెట్టుకింద టీస్టాల్లో నిద్రపోతున్న 14 ఏళ్ల కుమారుడు ఆకాశ్ మాత్రం మంటలకు బలయ్యాడు. తన వెనకగా చెలరేగుతున్న మంటల నుంచి సీతాబెన్ తప్పించుకుని పరుగెత్తుకుంటూ వస్తున్న వీడియో వైరల్‌గా మారింది. ఐసీయూలో కోలుకుంటున్న ఆమె మీడియాతో మాట్లాడింది. "నేను విమానాన్ని చూడలేదు. కానీ భారీ శబ్దం విన్పించింది. వెంటనే మంటలు, పొగ కమ్ము కుంటుండటంతో ఏమీ కన్పించకుండా పోయింది. భయపడి పరుగులు తీశాను" అంటూ గుర్తు చేసుకుంది.

### నా భార్యకింకా తెలియదు

సీతాబెన్ భర్త సురేశ్‌కుమార్ కూడా ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. "ప్రమాద సమ యంలో నేను ఇంట్లో ఉన్నా. టీ స్టాల్లో ఉన్న నా భార్యకు ఆకాశ్ లంచ్ బాక్స్ తీసుకెళ్లాడు. తర్వాత అక్కడే పడుకుని ప్రమాదానికి బలైపో యాడు" అంటూ కన్నీటిపర్యంతమయ్యాడు. "ఈ ఘోరం గురించి నా భార్యకు ఇంకా చెప్పలేదు. నా కొడుకు మృతదేహం గుర్తించలేనంతగా కాలిపోయింది. దాంతో పరీక్షల నిమిత్తం నా డీఎన్ఏ నమూనా ఇచ్చా" అంటూ గుండెలవిసేలా రోదించాడు.

## జిప్‌లైన్ తెగడంతో 30 అడుగుల ఎత్తు నుంచి కింద పడ్డ బాలిక

**ఇంటర్నెట్ డెస్క్:** జిప్‌లైన్ తెగడంతో ఓ బాలిక కింద పడి తీవ్ర గాయాలపాలైన ఘటన మనాలీలో వెలుగు చూసింది. దాదాపు 30 అడుగుల ఎత్తు నుంచి కింద పడ్డ బాలికకు పలు చోట్ల ఫ్రాక్చర్‌లు అయ్యాయి. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన బాలిక (12) త్రిష బిజ్వే మనాలీలో విహారయాత్రకు వెళ్లిన సందర్భంగా ఈ ప్రమాదం జరిగింది. జిప్‌లైన్ ద్వారా లోయమీదుగా కిందకు వస్తుండగా ఒక్కసారిగా తాడు తెగింది. దీంతో, చిన్నారి దాదాపు 30 అడుగుల ఎత్తు నుంచి లోయలో పడిపోయింది. చిన్నారిని తీవ్ర గాయాలయ్యాయని కుటుంబసభ్యులు తెలిపారు. శస్త్రచికిత్స కూడా జరిగిందని అన్నారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు బాధిత బాలిక తండ్రి తెలిపారు. ఇదిలా ఉంటే.. ఆదివారం ఉత్తరాఖండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలింది. డెహ్రాడూన్ నుంచి కేదార్‌నాథ్ వెళ్తున్న సమయంలో గౌరికుండ్, త్రిజుగి నారాయణ్ మధ్య హెలికాప్టర్ కూలిపోయింది. ఇది ఆర్యన్ కంపెనీకి చెందిన హెలికాప్టర్ అని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రతికూల వాతావరణమే ప్రమాదానికి కారణంగా సమాచారం. అంతకుమునుపు మరో హెలికాప్టర్ కూడా ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ వరుస ప్రమాదాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సీరియస్ అయ్యారు. హెలీ సర్వీసులపై స్పెషల్ ఆపరేషన్ ప్రొసీజర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.



## మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య

**లక్నో:** మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. ఉత్తర ప్రదేశ్ నుంచి కోల్‌కతా బయల్దేరాల్సిన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో సిబ్బంది ప్రయాణాన్ని నిలిపివేశారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం.. ఆదివారం (జూన్15)న ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లోని హిండన్ విమానాశ్రయం నుంచి ఎయిరిండియాకు చెందిన ఎయిరిండియా విమానం కోల్‌కతాకు బయల్దేరాల్సి ఉంది. అయితే, ఎయిర్‌పోర్టు నుంచి విమానం టేకాఫ్ అవ్వాల్సి ఉండగా.. సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో అప్రమత్తమైన పైలెట్ వెంటనే విమానాన్ని నిలిపివేశారు. సాంకేతిక లోపంపై సమాచారం అందుకున్న ఇంజినీర్లు విమానంలో తలెత్తిన సమస్యను పరిష్కరించే పనిలోపడ్డారు. ఫలితంగా, భద్రతా కారణాల దృష్ట్యా టేకాఫ్ వాయిదా పడింది. తిరిగి విమాన కార్యకలాపాలపై అంతరాయం ఏర్పడింది.

## సంపాదకీయం

# సింధు జీవధార సమరాయుధమా


ఒక దేశం యుద్ధంలో ఉన్నప్పుడు ఆ దేశ ప్రజలు, నాయకులు శత్రుదేశానికి వ్యతిరేకంగా తీవ్ర ప్రకటనలు చేస్తారు. అవి ఆచరణ సాధ్యంకాకున్నా సరే. కానీ, బాధ్యతాయుతమైన నాయకులు ఆ ప్రకటనలను పదేపదే పునరుద్ఘాటిస్తే దేశ ప్రయోజనాల దృష్ట్యా వాటిని నిశితంగా పరిశీలించవలసి ఉన్నది. సింధు నదీజలాల ఒప్పందం (ఇండస్ వాటర్ ట్రీటీ%-% ఐడబ్ల్యుటి) విషయంలో అటువంటి పరిస్థితే ఇప్పుడు భారత్‌కు తటస్థించింది. సింధు నదీజలాల ఒప్పందం గురించి రాజకీయవేత్తలు ఇప్పుడు ఏమి మాట్లాడుతున్నప్పటికీ అది కాల పరీక్షకు నిలిచింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య మూడు యుద్ధాలు జరిగినా వాటి ప్రభావం దాని అమలుపై పడలేదు. ఆ ఒప్పందాన్ని చారిత్రక తప్పిదంగా కొందరు ఘోషిస్తున్నారు. ఇది వివేకవంతమైన అభిప్రాయం కాదు. అంతకంటే మెరుగైన, ఉభయత్రా మేలైన ఒప్పందం ఇప్పుడు సాధ్యంకాదు. ఇరుగు పొరుగు దేశాలతో ఉమ్మడి నదీ పరీవాహక ప్రాంతాలున్న దేశం భారత్ మాత్రమే కాదు. ప్రపంచవ్యాప్తంగా కనీసం 286 నదీ పరీవాహక ప్రాంతాలను ఒకటి కంటే ఎక్కువ దేశాలు కలిగి ఉన్నాయి. 150కి పైగా దేశాలు వివిధ నదీ పరీవాహక ప్రాంతాలను పంచుకుంటున్నాయి. రాజకీయ సరిహద్దులను అధిగమించే నదీ పరీవాహక ప్రాంతాలు ప్రపంచ భూ విస్తీరణంలో 42 శాతంగా ఉన్నాయి. ఈ పరీవాహక ప్రాంతాలలో 300 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ రివర్ బేసిన్‌ల నిర్వహణ, యాజమాన్యం వివిధ ఒప్పందాలకు అనుగుణంగా జరుగుతోంది. మన దేశం వివిధ నదీ పరీవాహక ప్రాతాలను డజన్‌కు పైగా దేశాలతో పంచుకుంటున్నది. ఆయా ప్రాంతాలకు భారత్ ఎగువ దేశంగాను, దిగువ దేశంగాను ఉన్నది. నదీజలాల పంపకానికి సంబంధించి అనేక అంతర్జాతీయ ఒప్పందాలు, మార్గదర్శక సూత్రాలు, చారిత్రక రివాజులు ఉన్నాయి. ప్రపంచ అగ్రరాజ్యంగా ప్రభవించాలని ఆకాంక్షిస్తున్న భారత్ వాటన్నిటినీ గౌరవించవలసి ఉన్నది. అది అనివార్యం. నీరు, ప్రాదేశిక హక్కులు ఉన్న భూమి కాదు. నది సదా దిగువకే ప్రవహిస్తుంది. వివిధ చట్టాల ప్రకారం నీటి నిర్వహణ, యాజమాన్యం ఉంటుంది. ఇది ఎవరూ కొట్టివేయలేని సత్యం. నదీ పరివాహక ప్రాంతాలకు సంబంధించిన ఒప్పందాలలో సింధు నదీజలాల ఒప్పందం (ఐడబ్ల్యుటి) కొంతమేరకు భిన్నమైనది. 1947లో దేశ విభజన కాలం నుంచి భారత్, పాకిస్థాన్‌ల మధ్య అపరిష్కృతంగా ఉన్న వివాదాన్ని సింధు ఒప్పందం ఒక కొలిక్కి తీసుకువచ్చింది. ప్రపంచవ్యాప్తంగా చాలా నదీ పరీవాహక ప్రాంతాల ఒప్పందాలు నదీజలాల పంపకానికి సంబంధించినవి కాగా ఐడబ్ల్యుటి నదుల విభజనకు సంబంధించినది. ఈ ఒప్పందం సమకూర్చిన ఏర్పాటును భారత్ స్వయంగా కోరుకున్నదే. ఇటువంటి ఏర్పాటుకు భారత్ 1954లో సానుకూలత చూపగా పాకిస్థాన్ దాన్ని అంగీకరించేందుకు చాలా సంవత్సరాలు తీసుకున్నది. ఐడబ్ల్యుటి కింద సింధు నదీ వ్యవస్థను పశ్చిమ, తూర్పు నదులుగా విభజించారు. పశ్చిమ నదులు అయిన జీలమ్, చీనాబ్, ఇండస్‌ను పాకిస్థాన్‌కు కేటాయించారు. తన భూభాగాల గుండా ప్రవహించే ఈ నదుల నీటిని భారత్ చాలా పరిమితంగా మాత్రమే వినియోగించుకోవలసి ఉన్నది. ఆ నదులలో మొత్తం ప్రవాహ పరిమాణంలో ఎటువంటి తేడా సంభవించకుండా ఉండేలా మాత్రమే వినియోగించుకోవాలి. ఈ ప్రకారం ఆ మూడు పశ్చిమ నదులపై భారత్ ఎటువంటి ఆనకట్టలు నిర్మించకూడదు. తూర్పు నదులు అయిన రావి, బియాస్, సట్లేజ్‌లను భారత్‌కు కేటాయించారు. ఈ మూడు నదులు పాకిస్థాన్‌లోకి ప్రవేశించేంతవరకు వాటిపై పూర్తి నియంత్రణ భారత్‌కు ఉంటుంది. ఈ నదులలోని ప్రతి చుక్క నీటిని భారత్ వినియోగించుకోవచ్చు. పాకిస్థాన్‌కు ఏ మాత్రం నీరు ప్రవహించకుండా చేసేందుకు కూడా భారత్‌కు హక్కులు ఉన్నాయి. పాకిస్థాన్‌కు ఆ నదులు ప్రవహించకుండా భారత్ అడ్డుకున్నా అది ఐడబ్ల్యుటి ఉల్లంఘన కిందకు రాదు. సింధు నదీపరివాహక ప్రాంతం నాలుగుదేశాల%-% పాకిస్థాన్, భారత్, చైనా, అఫ్ఘానిస్తాన్%-%లో 1.14 మిలియన్ చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నది. సింధు ఆయకట్టులో నివసిస్తున్న మొత్తం జనాభా 2025లో 320మిలియన్లు. 2050 సంవత్సరం నాటికి ఈ జనాభా 380 మిలియన్లకు పెరగవచ్చని అంచనా. ఈ జనాభాలో 110 మిలియన్ (35శాతం) భారత్‌లో ఉండగా 195 మిలియన్ (61శాతం) పాకిస్థాన్‌లో ఉన్నారు. మిగతా 4శాతం మంది అఫ్ఘానిస్తాన్‌లో ఉన్నారు. చైనా పరిధిలో ఉన్న జనాభా సంఖ్య ఉపేక్షింపదగినది. పాకిస్థాన్ జనాభాలో 80 శాతం మంది, భారత్ జనాభాలో 8 శాతం మంది సింధు నదీపరివాహక ప్రాంతంలోనే నివసిస్తున్నారు. సింధు బేసిన్‌లో లభ్యమయ్యే మొత్తం ఉపరిత జలాల పరిమాణం 239 బిలియన్ క్యూబిక్ మీటర్లు (బిసిఎమ్). ఇందులో తూర్పు నదుల నుంచి ప్రవహించేది 73.3 బిసిఎమ్‌లు. ఈ జలాలపై భారత్‌కు సంపూర్ణ హక్కులు ఉన్నాయి. వివిధ ప్రాకృతిక కారణాల వల్ల భారత్ ఈ జలాలను పూర్తిగా వినియోగించుకోలేకపోతోంది. కేవలం 46 బిసిఎమ్‌లను మాత్రమే వినియోగించుకోగలుగుతుంది. భారత్ తన అవసరాలకు తగ్గట్టుగా ఈ నీటిని వినియోగించుకోవచ్చు. అయితే కేవలం 16.3 బిసిఎమ్‌లను మాత్రమే నిల్వచేసుకోగల సామర్థ్యం మాత్రమే కలిగి ఉంది. మిగతా జలాలు పాకిస్థాన్‌లోకి ప్రవహిస్తున్నాయి. వాటిని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉన్నది. అయితే వాటిని నిల్వ చేసుకునే సామర్థ్యం భారత్‌కు లేదు. పాకిస్థాన్‌కు కేటాయించిన పశ్చిమ నదుల నుంచి లభ్యమయ్యే సగటు నీటి సామర్థ్యం 165 బిసిఎమ్. ఐడబ్ల్యుటి ప్రకారం వాటిని సంపూర్ణంగా వినియోగించుకునే హక్కు పాకిస్థాన్‌కు ఉన్నది. తన భూభాగాల గుండా ప్రవహించే ఈ పశ్చిమ నదుల నీటిని మళ్లించేందుకుగానీ, నిల్వచేసుకునేందుకుగానీ భారత్‌కు హక్కు లేదు. ఐడబ్ల్యుటి ఇప్పటికే అంతర్జాతీయ అంశమయింది. పాకిస్థాన్ దాన్ని తన ప్రచారానికి, ఉగ్రవాదంపై చర్చను దారి మళ్లించేందుకు పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటుంది. సాయుధ సంఘర్షణ కాలంలో నదీజలాల పరిరక్షణ విషయమై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నిర్వహించిన ఒక సమావేశంలో భారత రాయబారి మాట్లాడుతూ సింధునది ఎగువ ప్రాంత దేశంగా భారత్ ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వస్తోందని పునరుద్ఘాటిస్తూ ఐడబ్ల్యుటి పీఠిక ప్రస్తావించిన 'సుహృద్భావ, స్నేహ స్ఫూర్తిని పాకిస్థానే ఉల్లంఘించిందని విమర్శించారు. ఉగ్రవాదులు తుల్‌బుల్ నేవిగేషన్ ప్రాజెక్ట్‌పై కూడా దాడి చేశారని ఆయన పేర్కొన్నారు. పాక్ ప్రేరేపిస్తున్న ఉగ్రవాదుల వల్ల ఆ ప్రాజెక్ట్ భద్రతకు, ప్రజల ప్రాణాలకు రక్షణ కొరవడుతోందని భారత రాయబారి అన్నారు. అదే సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధి సైమా సలీమ్ మాట్లాడుతూ పాకిస్థాన్‌లో 24కోట్ల ప్రజలకు ప్రాణరక్షకంగా ఉన్న సింధుజలాల ప్రవాహానికి భారత్ అవరోధాలు కల్పిస్తోందని అంటూ, 'నీరే ప్రాణం. అది సమరాయుధం కానేకాదు' అని వ్యాఖ్యానించారు. చెప్పవచ్చినదేమిటంటే ఐడబ్ల్యుటి భవిష్యత్తును న్యూఢిల్లీలో నిర్ణయించేందుకు ఆస్కారం లేనేలేదు. అంతర్జాతీయ వేదికలలోను లేదా అంతర్జాతీయ న్యాయస్థానంలో దానిపై విస్తృత చర్చల ద్వారా అది నిర్ణయమవుతుందనేది స్పష్టం. సింధు వివాదానికి ఇటువంటి పరిష్కారం కోసమే పాకిస్థాన్ సకల ప్రయత్నాలు చేస్తోంది. పహల్గాం ఉగ్రఘాతుకానికి మొదటి ప్రతిస్పందనగా సింధు నదీజలాల ఒప్పందం అమలును నిలిపివేస్తామని భారత్ ప్రకటించింది. 2016లో కూడా భారత్ ఇటువంటి హెచ్చరికే చేసింది. అయితే అప్పుడుగానీ, ఆ తరువాత గానీ ఏమీ జరగలేదు. తమ పోరాటం ఉగ్రవాదుల నిర్మూలనకేనని భారత్ పదేపదే చెప్పుతుండగా ఐడబ్ల్యుటి అమలును నిలిపివేయడం తమ ప్రజలను అకారణంగా శిక్షించడమేనని పాకిస్థాన్ ఆక్రోశిస్తోంది. ఆపరేషన్ సిందూర్ పూర్వాపరాలను ప్రపంచ దేశాల నాయకులకు వివరించేందుకు మోదీ సర్కార్ పంపించిన భారత పార్లమెంటరీ ప్రతినిధుల బృందాలు ఐడబ్ల్యుటి అమలు నిలిపివేత విషయంలో ఎదురైన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంలో ఇబ్బందుల నెదుర్కొన్నాయి. అంతర్జాతీయ పర్యవసానాలను ఉపేక్షించి పాకిస్థాన్‌కు ప్రవహించే సింధు జలాలను నిలిపివేసేందుకు భారత్ దృఢంగా నిర్ణయించుకుందనే అనుకుందాం. ఆ నిర్ణయాన్ని అమలుపరచడం సాధ్యమవుతుందా? సింధునదిపై భారత ప్రభుత్వ నివేదిక ఒకటి ఇండస్ బేసినులో సగటు నీటి లభ్యత 73 బిసిఎమ్ (బిలియన్ క్యూబిక్ మీటర్లు) పేర్కొంది. ఉపయోగించుకోగల మొత్తం ఉపరితల జలాల లభ్యత 46 బిసిఎమ్ అని, ప్రస్తుత 'లైవ్ స్టోరేజి కెపాసిటీ' 16.3 బిసిఎమ్ అని ఆ నివేదిక పేర్కొంది.

# మట్టిని మట్టుపెడుతున్న మందు



పుడమి గర్భంలోని జీవాన్ని హరిస్తున్నది కలుపు కాదు, కలుపును చంపేందుకు మానవులు చేస్తున్న చర్యలే. దానికి మూలకారణం గ్లైఫోసేట్' అనే నాన్-సెలెక్టివ్ హెర్బిసైడ్. ఇది వాడిన భూమిలో జీవమనేదే మిగలదు. ఈ రసాయనం పడిన చోట మట్టి శ్వాస కూడా తీసుకోలేదు. పంటల మీద పడితే మాడిపోతాయి. ఆ మందు వాడిన గడ్డిని తినే మూగజీవాలు సైతం చనిపోతాయి. రైతులు తీవ్ర అనారోగ్యాల బారినపడతారు. భూమిలో జీవానికి, భూమిపై మానవాళికి పెనుముప్పుగా మారిన ఈ గడ్డి మందును చాలా దేశాలు నిషేధించాయి. కానీ, మన దేశంలో మాత్రం యథేచ్ఛగా క్రయవిక్రయాలు జరుగుతుండటం శోచనీయం.అమెరికాలోని ఒక ప్రముఖ కంపెనీ 1970లో మొదటిసారిగా గ్లైఫోసేట్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇది మొక్కల్లోని ఒక ముఖ్యమైన ఎంజైమ్‌ను నిరోధించి, మొక్కల ఎదుగుదలను అడ్డగిస్తుంది. దీన్ని ప్రధానంగా కలుపు నివారణ కోసం వాడుతున్నప్పటికీ, ఇది పంటలు, మట్టిలోని ఇతర జీవులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. కూలీల ఖర్చులను తగ్గించేందుకు రైతులు గ్లైఫోసేట్‌ను విస్తృతంగా వాడుతున్నారు. కలుపును నివారిస్తున్నట్టు అన్నదాతలు భావిస్తున్నారు. కానీ, దీర్ఘకాలంలో భూసారం తగ్గిపోయి దిగుబడి పడిపోతుంది. అంతేకాదు, కర్షకులు కూడా రోగాల బారినపడి అనవసర ఖర్చుల భారం మోయాల్సి వస్తుంది. గ్లైఫోసేట్ పిచికారి మూలంగా నెలకు సగటున 12 మంది రైతులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నట్టు 2023లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఒక అధ్యయనంలో తేలింది. ఎయిమ్స్ నివేదిక ప్రకారం.. గ్లైఫోసేట్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో గర్భస్థ శిశువుల వృద్ధిలో లోపాలు 18 శాతం వరకు పెరిగాయి. గ్లైఫోసేట్ వల్ల మట్టిలోని ఫంగై, బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు నశించి హ్యూమస్ ఉత్పత్తి నిలిచిపోతుంది. ఇది కార్బన్ నిల్వల తగ్గుదలకు దారితీసి, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాన్ని పెంచుతుంది. తద్వారా వాతావరణ మార్పులకు ఇది పరోక్షంగా కారకమవుతుంది. దీని వాడకం గణనీయంగా పెరగడం వల్ల వాతావరణంపై దుష్ప్రభావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఐరాస ఐపీసీసీ-2022 నివేదిక స్పష్టం చేసింది. జర్మనీ, ఆస్ట్రియా, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్స్ వంటి దేశాల్లో ఈ రసాయనంపై నిషేధం కొనసాగుతున్నది. 2018లో అమెరికాలోని కాలిఫోర్నియాలో ఈ రసాయనాన్ని ఉత్పత్తి చేస్తున్న కంపెనీపై ఓ రైతు కేసు వేశాడు. దుష్ప్రభావాలు ఉన్నట్టు రుజువు కావడంతో సదరు రైతుకు 289 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించాల్సి వచ్చింది. అమెరికాలో ఈ కంపెనీపై ఇప్పటివరకు ఇలాంటి కేసులు లక్షకు పైగా దాఖలయ్యాయి. ఆహార పదార్థాల్లో గ్లైఫోసేట్ అవశేషాలు ఎక్కువవుతున్నాయని కెనడాలో హెచ్చరికలు జారీ అయ్యాయి. 2022 నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వం దీనిపై పాక్షిక నిషేధం విధించింది. కానీ, అది నామమాత్రమే. రసాయన కంపెనీల ప్రలోభాలకు లోనై పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు దీని వినియోగాన్ని ప్రోత్సహిస్తుండటం విషాదం. ఏపీ, తెలంగాణల్లో గతంలో 60 రోజులపాటు తాత్కాలికంగా నిషేధించారు. కానీ, ప్రస్తుతం ఇది మార్కెట్లలో విచ్చలవిడిగా లభిస్తున్నది. తమకు అధికారం లేకపోయినా కేరళ, సిక్కిం లాంటి రాష్ట్రాలు రాజకీయ సంకల్పంతో శాశ్వత నిషేధాన్ని అమలు చేస్తున్నాయి. కానీ, ఏపీ, తెలంగాణల్లో మాత్రం ఆ సంకల్పం కొరవడింది. ఈ రసాయనాన్ని వినియోగిస్తున్న రైతులు ఆర్థికంగా, శారీరకంగా చితికిపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ శాఖ, పరిశోధన సంస్థలు తమ బాధ్యతను మరిచి కార్పొరేట్ కంపెనీల ప్రలోభాలకు తలొగ్గడంతో అన్నదాతల జీవితాలు ఆవిరైపోతున్నాయి. ఇప్పటికైనా గ్లైఫోసేట్‌పై శాశ్వత నిషేధం విధించాలి. జీవ, సేంద్రియ కలుపు నివారణ పద్ధతులను అభివృద్ధి చేయాలి. రైతులకు అవగాహన కల్పించాలి. రైతు శ్వాస ఆగకూడదంటే, మట్టిలో జీవం కొనసాగాలంటే, భవిష్యత్తు పంటల భద్రత కోసం ట్గ్లైఫోసేట్‌కు శాశ్వతంగా చరమగీతం పాడాలి. ఒక్క రైతే కాదు, మట్టి, ఒక తరం, దేశ భవిష్యత్తే ప్రమాదంలో ఉంది. దీన్ని మౌనంగా చూస్తూ ఉంటే మనం కూడా మట్టి గొంతు పిసికినవాళ్లమవుతాం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు జీవరక్షణ యజ్ఞాన్ని ప్రారంభించాలి.

# తూర్పు ఆఫ్రికాలో ఇనుపపాము




తూర్పు ఆఫ్రికాలోని ప్రాంతాలను అనుసంధానించడానికి, కెన్యా నుంచి ఉగాండా వరకూ రైలు మార్గాన్ని నిర్మించాలని బ్రిటిష్ సామ్రాజ్య పాలకులు నిర్ణయించారు. చౌక శ్రమశక్తికి వెసులుబాటు కల్పించిన బానిసత్వ వ్యవస్థ అప్పటికే రద్దయ్యింది. దీంతో రైలు మార్గాన్ని నిర్మించడానికి కాంట్రాక్ట్ ప్రాతిపాదికన, తక్కువ ధరలో ఒప్పంద కార్మికులను భారతదేశం నుంచి తెచ్చుకోవచ్చు అనుకున్నారు తూర్పు ఆఫ్రికా వలస పాలకులు. దానికోసం 'ఇంపీరియల్ బ్రిటిష్ ఈస్ట్ ఆఫ్రికా కంపెనీ'ని 1888లో స్థాపించి, 1896లో మొంబాసా నుంచి విక్టోరియా సరస్సు దాకా రైల్వే ట్రాక్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అవసరమైన కార్మికులు, సహాయక అధికారులను నియమించడానికి బాధ్యత వహించే ఒక ఏజెంట్‌ను కరాచీలో నియమించారు. ప్రధాన నియామక కేంద్రమైన లాహోర్‌లో ఒక బ్రాంచ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. భారతదేశంలో రైల్వే నిర్మాణాన్ని ప్రారంభించిన దాదాపు 40 సంవత్సరాల తరువాతనే, తూర్పు ఆఫ్రికాలో రైళ్ల నిర్మాణ ఆలోచన మొదలయింది. భారతదేశంలో అటువంటి నిర్మాణ పనుల్లో పనిచేసిన కార్మికుల మీద బ్రిటిష్ వారి దృష్టి పడింది. ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం, జీతం, ఉచితంగా తిరుగు ప్రయాణం లాంటి జనాకర్షక హామీలతో, పంజాబ్‌లోని గ్రామాల నుంచి కేవలం మగ, యువకార్మికులను సమీకరించగలిగారు. బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి చెందిన ప్రత్యేక చార్టర్డ్ స్టీమర్లలో వారినందరినీ కరాచీకి పంపారు. అక్కడి నుంచి మొంబాసాకు దాదాపు 3వేల మైళ్లు, తొమ్మిది రోజుల ప్రయాణం. 1896 జనవరి 24న మొంబాసాలో 350 మంది పంజాబీల మొదటి జట్టుతో ఒప్పంద కార్మిక వ్యవస్థ అక్కడ ప్రారంభమైంది. 7,500 మంది నైపుణ్యం ఉన్న కార్మికులు, 20 వేల మంది నైపుణ్యం లేని కార్మికులు భారతదేశం నుంచి వెళ్లారు. మొత్తం మీద, రైల్వే నిర్మాణంలో 32 వేల మంది భారతీయులు ఉపాధి పొందారు. 1898లో రైల్వే నిర్మాణం 100 మైళ్ల దూరం వరకూ సాగింది. తీరం నుంచి 326 కి.మీ దూరంలో ఉన్న నైరోబీకి మే 1899లో చేరుకుంది. ఆ తరువాత అక్కడ అది కీలకమైన ఓడరేవు అయింది. అయితే 200 మైళ్ల ప్రయాణం తరువాత, రైల్వే నిర్మాణంలో అత్యంత భయంకరమైన అధ్యాయాలలో ఒకటి 1898లో త్సావో నది మీద వంతెన నిర్మాణ సమయంలో జరిగింది. నరమాంస భక్షక మగ సింహాల జత, కార్మికుల శిబిరాలకు చేరి, రాత్రిపూట గుడారాలలో నిద్రిస్తున్న కార్మికులను బయటకు లాగి భక్షించేవి. పది నెలల పాటు కొనసాగిన ఆ దాడిలో వందమందికి పైగా మరణించారు. వందలాది మంది కార్మికులు త్సావో నుంచి పారిపోవడంతో రైల్వే నిర్మాణం దాదాపు ఆగిపోయింది. ఆ సింహాలు కొంతకాలం తర్వాత, పనిలో ఉన్న పురుషులను వెంబడించడంలో నిపుణులయ్యాయి. సింహాలు అనుసరించిన పద్ధతులు అసాధారణమైనవి కావడంతో, ఆ రెండు మగ సింహాలూ కచ్చితంగా సింహాల శరీరంలోకి ప్రవేశించిన దెయ్యాలని భారతీయ కార్మికులు నమ్మడం మొదలుపెట్టారు. సింహాలను అంతం చేసే పని రైల్వే నిర్మాణాన్ని పర్యవేక్షించే ఇంజనీర్, లెఫ్టినెంట్ కల్నల్ జాన్ ప్యాటర్సన్ మీద పడింది. వారాల తరబడి నిరంతరాయంగా వెంబడించిన తర్వాత, ప్యాటర్సన్ ప్రాణాలకు తెగించి సింహాలను అంతం చేయగలిగాడు. వీటి నిర్మూలన ఆ రైల్వే చరిత్రలో ఒక భయంకరమైన అధ్యాయానికి ముగింపు పలికింది. 'దెయ్యం' 'చీకటి' అనే మారుపేరుతో వాటిని చెప్పుకునేవారు. రైలు నైరోబీ రైల్వే రిఫ్ట్ వ్యాలీ వైపు మళ్లిన తర్వాత ఆ ప్రాంతం మరీ ప్రమాదకరంగా మారింది. నిర్మాణం త్సావో నదికి చేరుకోకముందే, రైల్వే కార్మికుల మీద అక్కడి మాసాయి తెగ భయంకరంగా దాడి చేసింది. దానికి కారణం గతంలో (నవంబర్ 1895) ఇద్దరు మాసాయి గిరిజన బాలికల మీద అత్యాచారం జరగడమే. దానికి ప్రతిక్రియగా, మాసాయి తెగ దాదాపు ఆరు వందల మందికి పైగా రైల్వే కార్మికులను హతమార్చింది. మరొక ముఖ్యమైన ప్రతిబంధకం... అక్కడి సెత్సే దోమల కాటు. ఇవి కార్మికులలో నిద్ర జబ్బును సృష్టించేవి. క్లిష్టమైన భూభాగం కారణంగా చాలామంది మలేరియా, నల్ల జ్వరంతో మరణించారు. అనేక మరణాలకు అక్కడ ఏ వైద్య సదుపాయాలూ లేవు. పేలుడు పదార్థాలతో పని చేయడం వల్ల, వడదెబ్బల వల్ల, సొరంగాల తవ్వకాలలో కార్మికులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. విక్టోరియా సరస్సుకి దగ్గరగా రైలు మార్గం విస్తరించడంతో నిర్మాణ పనుల్లో ఆటంకాలు మరింత పెరిగాయి. కార్మికుల పరిస్థితి మరింత దిగజారింది. అయినా భారతీయ ఒప్పంద కార్మికుల అకుంఠిత కృషి కారణంగా రైల్వే అథారిటీ ఆరేడు సంవత్సరాల వ్యవధిలోనే నిర్మాణాన్ని పూర్తి చేయగలిగింది. 1899లో తీరం నుంచి నైరోబీ వరకు, 1900 నాటికి నకురు ప్రాంతం వరకూ రైల్వే పనులు పూర్తయి, 1901లో విక్టోరియా సరస్సు తీరంలో కిసుము ప్రాంతానికి రైల్వే అథారిటీ చేరుకుంది. మొంబాసా నుంచి కిసుము దాదాపు 560 మైళ్ల దూరంలో ఉంది. కిసుముకు చేరుకునే నాటికి దాదాపు 2,500 మంది మరణించారు. 1903 నాటికి విక్టోరియా సరస్సు వరకు రైలు మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేశారు. పూర్తిగా స్థానిక కార్మికులపై ఆధారపడి ఉంటే రైల్వే నిర్మాణం కనీసం ఇరవై సంవత్సరాలు పట్టేదని బ్రిటిష్ అధికారులే భావించారు. ఆ ప్రశంస, కీర్తి అక్కడి ఒప్పంద భారతీయ కార్మికులకే చెందుతాయి. రైల్వేను నిర్మించడానికి మొత్తం 31,983 మంది భారతీయ కార్మికులు పని చేశారు. 6,454 మంది వ్యక్తులు ట్రాక్‌లు వేయడం మూలంగా అశక్తులయారు. రైల్వే నిర్మాణం పూర్తయిన తర్వాత 6,724 మందిని వారి సంరక్షిత రాజ్యంలో పని చేసేందుకు తీసుకున్నారు. వీరిలో 2,000 మందిని మాత్రమే రైల్వే శాఖల్లో నియమించుకున్నారు. ఆఫ్రికా సమాజానికి ఆ రైల్వే అనేక విధాలుగా ఉపయోగపడింది. భారతీయ ఒప్పంద కార్మికులు పోషించిన పాత్రతో తరువాత ఆఫ్రికా సమాజంలో అనేక మార్పులొచ్చాయి. రైల్వే నిర్మాణానికి ప్రారంభ ఖర్చు 50 లక్షల డాలర్లుగా నిర్ణయించబడినా, దాని నిర్మాణానికి బ్రిటిష్ వారికి 90 లక్షల డాలర్ల వరకూ ఖర్చయింది. అది పార్లమెంటులోనూ, మీడియాలోనూ తీవ్ర ఆగ్రహాన్ని సృష్టించింది. నిర్మాణం ప్రారంభించకముందే, ఈ ఆలోచనను వ్యతిరేకించినవారు చాలా మంది ఉన్నారు. వీరిలో ఒకరైన హెన్రీ లాబౌచెర్ కామన్స్ సభలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి జార్జ్ కర్జన్‌ను ఇలా ఆక్షేపించాడు: 'దీనికి ఎంత ఖర్చవుతుందో ఏ పదాలూ చెప్పలేవు/ దాని లక్ష్యం ఏమిటో ఏ మెదడూ ఊహించలేదు/ అది ఎక్కడి నుంచి మొదలవుతుందో ఎవరూ కనిపెట్టలేరు/ అది ఎక్కడికి వెళుతుందో ఎవరికీ తెలియదు... స్పష్టంగా అది ఒక ఉన్మాద లైను తప్ప మరొకటి కాదు' అని. ఉగాండా రైల్వేను లూనాటిక్ (ఉన్మాద/పిచ్చి) అనే పదంతో పేర్కొనడం అదే మొదటిసారి. 'లూనాటిక్ ఎక్స్‌ప్రెస్' అనే పదాన్ని చార్లెస్ మిల్లర్ 1971లో తన పుస్తకం 'ది లూనాటిక్ ఎక్స్‌ప్రెస్: యాన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇన్ ఇంపీరియలిజం'లో ఉపయోగించాడు. అయితే కొంతమంది స్థానికులు ఆ ఎక్స్‌ప్రెస్‌ను 'ఇనుప పాము' అని పిలుచుకున్నారు. దానికి కారణం%-% ఇప్పుడు కెన్యాగా పిలువబడే ప్రదేశంలో యూరోపియన్లు అడుగుపెట్టడానికి వంద సంవత్సరాల క్రితమే, కిమ్నియోల్ అనే గిరిజన ప్రవక్త గడ్డి మైదానాల గుండా జారిపోయే ఒక క్రూరమైన 'ఇనుప పాము' గురించి మాట్లాడాడు. 'అది పశువులను మింగేస్తుందని, వారి భూములను దోచుకుంటుందని, దారిలో విధ్వంసం సృష్టిస్తుందని, ఆ మృగం, ఇంతకు ముందెన్నడూ చూడని ఒక రకమైన విదేశీయుడిని తీసుకువస్తుందని, ఒక రోజు వారి భూమిని పరిపాలించే వింతైన ఎర్రటి జుట్టు గల వ్యక్తిని తీసుకొస్తుందని' అతను చెప్పాడు. అతను చేసిన ప్రవచనం ఒక విషయాన్ని స్పష్టపరిచింది%-% అక్కడి ప్రజలకు కష్టాలు రాబోతున్నాయని! కిమ్నియోల్ ప్రవచనాలు నిజమని తేలినప్పటికీ 'ఇనుప పాము' ఆ ప్రజల జీవితాలను ఆయన కూడా ఊహించలేని విధంగా మార్చింది. ఆశ్చర్యంగా బ్రిటిష్ పత్రికలు సైతం దానిని 'ఇనుప పాము' అనే అన్నాయి, ఎందుకంటే దాని నిర్మాణ సమయంలో అపారమైన సంపద వృథా అయింది. ఆ ప్రాంతంలో నివసించిన తెగలు రైల్వే నిర్మాణాన్ని ప్రతిఘటించాయి. ఈ రైలు మార్గం ఉగాండా, కెన్యా అంతర్భాగాలను, కెన్యాలోని హిందూ మహాసముద్ర నౌకాశ్రయాన్ని మొంబాసాతో అనుసంధానించింది. మొదటి ప్రపంచ యుద్ధంలో తూర్పు ఆఫ్రికాలో జర్మనీని ఓడించడానికి బ్రిటిష్ వారికి సహాయపడి, ఇతర వలస రాజ్యాలతో కమ్యూనికేషన్ కొనసాగించడానికి చాలా ముఖ్యమైనదిగా మారింది. రైల్వే రాకముందు నైరోబీ జనావాసాలు లేని చిత్తడినేల. నేడు నైరోబీ కెన్యాలో ముప్పై లక్షలకు పైగా జనాభా ఉన్న అతిపెద్ద నగరం. నిద్రాణస్థితిలో ఉన్న తీరప్రాంతం మొంబాసా అనంతరం పట్టణమై, ఆధునిక ఓడరేవుగా రూపాంతరం చెందింది. కెన్యాతో పోలిస్తే ఉగాండాకు ఇప్పుడు వ్యవసాయం నుంచి సమృద్ధిగా రాబడి వస్తోంది. 1938 నాటికి, పత్తి సాగు ఒక్కటే 30 లక్షల ఎకరాల భూమిని ఆక్రమించింది. 1900%-%04 సంవత్సరాల మధ్య బ్రిటిష్ తూర్పు ఆఫ్రికా కమిషనర్‌గా ఉన్న చార్లెస్ ఎలియట్ వీటన్నింటినీ గమనించి ఇలా వ్యాఖ్యానించాడు: 'ఒక దేశం రైల్వేను సృష్టించడం అసాధారణం కాదు, కానీ రైల్వేనే ఒక దేశాన్ని సృష్టించడం అసాధారణం.'

సోమవారం 16 జూన్ 2025 జయ జయహే

# వృద్ధ తల్లిదండ్రులను వేధించి నిర్లక్ష్యం చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయిలి

-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ



**విజయనగరం జయజయహే** ..ఈరోజు ప్రపంచ వయోవృద్ధుల పై వేధింపుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విజయనగరం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి గారు శ్రీ డాక్టర్ ఏ కృష్ణ ప్రసాద్ గారు విజయనగరం పూల్ బాగ్ లో ఉన్న ప్రేమ సమాజం వృద్ధాశ్రమం ను సందర్శించిరి. ఈ సందర్భంగా వయోవృద్ధుల కు న్యాయ అవగాహన సదస్సును ఏర్పాటు చేసినారు. ఈ న్యాయ అవగాహన సదస్సులో వయోవృద్ధులకు సంబంధించిన చట్టాల కోసం మరియు వారి హక్కుల కోసం తెలియజేసినారు. వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు మనకు భారం కాదని మనకు వారు బలమని హేతువు పలికారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేసినట్లయితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు. తల్లిదండ్రుల కొరకు వయోవృద్ధుల పథకమును గూర్చి వారికి తెలియజేశారు. అట్టివారు ఎవరైనా నిరాదరణ గురు అయినట్లయితే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చునని లేదా జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1 5 1 00 కు ఫోన్ చేసి తగిన న్యాయ సహాయం పొందవచ్చునని తెలియజేశారు. వృద్ధుల సంక్షేమము మరియు వారి యొక్క మనోవర్తి కోసం ఉన్న చట్టాల గురించి వారికి తెలియజేశారు. వృద్ధుల సంరక్షణ మరియు వారి సంక్షేమం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎప్పుడు ముందుంటుందని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సమాజం వృద్ధాశ్రమం యొక్క అధ్యక్షులు శ్రీ పెద్దింటి అప్పారావు గారు ఉపాధ్యక్షులు శ్రీ కనకల రఘు రామారావు గారు గారు జాయింట్ సెక్రెటరీ సిహెచ్ చిన్నయ్య గారు అడ్వకేట్ తాడిరాజు గారు పాల్గొన్నారు.రి

## జన సైనికులకు అండగా పవన్ కళ్యాణ్

వారి కృషి పార్టీ అభివృద్ధి



**చోడవరం జూన్ 15** ప్రజా సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో మన చేద్దామని చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పి వి ఎస్ ఎం రాజు జనసైనికులకు పిలుపునిచ్చారు. ఆదివారం రోలుగుంట మండలం కుసర్లపూడి గ్రామంలో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు ద్వారపు రెడ్డి రామకృష్ణ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత 11ఏళ్ల నుండి ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసైనికులు వీర మహిళలు అలు పెరుగక ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్నారని పార్టీ ఇంతగా పటిష్టమైనది అంటే దానికి కారణం జన సైనికులు వీర మహిళలు కారణమన్నారు. వారి సేవలను పార్టీ ఎల్లప్పుడూ గుర్తించుకుంటుందని పవన్ కళ్యాణ్ వారికి ఎల్లప్పుడూ భరోసాగా ఉంటారని అన్నారు. అలాగే ఈరోజు కుసర్లపూడి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయడం చాలా సంతోషం కలిగించిందని అన్నారు.అలాగే రాబోయే రోజుల్లో మన ప్రభుత్వం ద్వారా ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేద్దామని వచ్చే ప్రతి ఎన్నికల్లోను జనసేన విజయం వైపు వెళ్లే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానికులు తన దృష్టి తీసుకువచ్చిన పలు సమస్యలకు స్పందించిన రాజు తొందరలోనే గ్రామ పర్యటన చేసి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ప్రయత్నిస్తామని అంటూ కొన్ని సమస్యలను అక్కడ నుండే స్థానిక పంచాయతీ సెక్రెటరీ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం రామ అప్పారావు, కార్యదర్శి సిరిపురపు రమేష్, మండల పార్టీ అధ్యక్షులు బలిజ మహారాజు, మైచర్ల నాయుడు, డివిస్ నాయిడు, పార్టీ నాయకులు బేతా సతీష్ ,పరవాడ దొరబాబు లాలం నరసింగరావు,తుమ్మపాల రమేష్ , వజ్రపు రమేష్ ,సోమిరెడ్డి బాబ్జి, బుంగ కోటి, అరిపి త్రినాథ్, ఇటంశెట్టి జగ్గనాయుడు, సోమల్ల నాయుడు, సోమిరెడ్డి శివశంకర్, లొట్ల శివ, చింతల కిషోర్, వెంకన్నపాలెం జగదీష్ ,సీమనపల్లి మహేష్ ,సీతా గణేష్ , చెరకాన సత్తిబాబు, చుక్కల శ్రీను,బెజవాడ వాసు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## విషాహారం తిన్న వారంతా సేఫ్

ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ తీసుకుని తిరుగు పయనం

జిజిహెచ్ ఆర్ఎంఓ డా. వెంకట్



**పాడేరు,జయ జయహే జూన్ 15:** వాంతులు విరోచనాలతో పాడేరు సర్వజన ఆసుపత్రిలో జాయిన్ అయిన 19 మంది రోగుల పరిస్థితి నిలకడగా ఉందని, ఆదివారం మధ్యాహ్నం వారి కోరిక మేరకు డిశ్చార్జ్ చేయడం జరిగిందని జిజిహెచ్ ఆర్ఎంఓ డా. జి. వెంకట్, జనరల్ మెడిసిన్ హెడ్ డా. సురేష్ రెడ్డి తెలిపారు. వివరాలలోకి వెళ్తే... శ్రీ మొదకొండమ్మ అమ్మవారి దర్శనార్థం అనకాపల్లి, తూర్పు గోదావరి జిల్లాల నుండి 19 మంది భక్తులు శనివారం పాడేరు చేరుకున్నారు. ఆ రోజు మధ్యాహ్నం రెండు గంటలకు ఆహారం తయారు చేసుకుని వచ్చి అర్ధ రాత్రి తరువాత తినడంతో అది సరిగా అరగక ముందుగా వాంతులు, తదుపరి విరోచనాలు మొదలయ్యాయి. దాంతో జిజిహెచ్ లో జాయిన్ అయిన సదరు భక్తులకు అత్యవసర చికిత్సలు అందజేయడంతో ముగ్గురు భక్తులు వెంటనే డిశ్చార్జ్ కాగా మిగిలిన 16 మందికి చికిత్స అనంతరం తగ్గుముఖ0 పట్టడంతో ఆదివారం మధ్యాహ్నం డిశ్చార్జ్ అడిగి తీసుకుని తిరుగు ప్రయాణమ య్యారని డాక్టర్ల బృందం వివరించింది. విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాషా హుటాహుటిన జిజిహెచ్ కు వెళ్లి వారికి అందుతున్న చికిత్సపై ఆరా తీసి సరియగు చికిత్స అందించాలని సూచించారు.

## వైస్సార్సీపీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు జనసేన పార్టీలో చేరిక పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పంచకర్ల





**పెందుర్తి జయ జయహే** పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ జనసేన క్యాంపు కార్యాలయంలో జనసేన పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఆద్వర్యంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ సమక్షంలోలి పాయకరావుపేట నియోజకవర్గం కుమార పురం ,రాజగోపాలపురం, కందిపూడి గ్రామాల నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజగోపాలపురం గ్రామ సర్పంచ్ యన్నంరెడ్డి లోవరెడ్డి అనుచరులతో కలిసి సుమారు 100 మంది జనసేన పార్టీలోకి చేరారు ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పాయకరావుపేట మండలం అధ్యక్షులు యగదాసు నానాజీ, నక్కపల్లి మండలం అధ్యక్షులు వెలగా సుధాకర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు జగ్గన్నదొర, మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజీ, అరట్లకోట జనసేన గ్రామ అధ్యక్షులు తుమ్మల గణేష్, నీలాపు నాగిరెడ్డి, యన్నంరెడ్డి మాధవరెడ్డి, మంగి మహారాజరెడ్డి, యన్నంరెడ్డి నెహ్రూ రెడ్డి, దలాయి రామచంద్రారెడ్డి, నీలాపు వెంకటరమణ రెడ్డి, కుప్పిలి బాస్కర రెడ్డి, దొండపాటి సూరిబాబు, సఖినేపల్లి సతీష్, కోడా సురేష్ గరికిన కొండబాబు, చొక్కా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సునీల్ కుమార్ కు గ్లోబల్ స్టార్ ఐకాన్ అవార్డ్



**పిఠాపురం, జయ జయహే :** గ్లోబల్ ఫౌండేషన్ తొమ్మిదవ వార్షికోత్సవంలో భాగంగా ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ డా. వి.సురేష్ కుమార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ స్టార్ ఐకాన్ అవార్డ్ 2025 పురస్కారాల్లో భాగంగా పిఠాపురంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సునీల్ కుమార్ యాండ్ర గ్లోబల్ స్టార్ ఐకాన్ పుష్కారానికి ఎంపికయ్యారు. గ్లోబల్ ఫౌండేషన్ తొమ్మిదవ వార్షికోత్సవ కార్యక్రమాలు హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభ ప్రాంగణంలో ఉన్న కళా మారుతి వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు చలనచిత్ర పరిశ్రమ నుంచి ముఖ్యఅతిథిగా 30 ఇయర్స్ ఇండస్ట్రీ డా. బి.పృథ్వీరాజ్, అతిథులు సినీ నటి పవిత్ర, మిస్ యూనివర్స్ 2022 డాక్టర్ సృజన, వర్ధమాన నటి కొల్లు నాగశ్రీ, సింగర్ మరియు యాంకర్ ప్రశాంతి, న్యాయవాది, సినీ ఆర్టిస్ట్ పసునూరి శ్రీనివాసులు, రియాల్టర్ ఆక్సిజన్ ఫౌండర్ %ఉ% సీఈవో డా. నంది రామేశ్వరరావు తదితరులు చేతుల మీదుగా డాక్టర్ సునీల్ కుమార్ యాంఢ్ర గ్లోబల్ స్టార్ ఐకాన్ అవార్డ్ 2025 అందుకున్నారు. సునీల్ కుమార్ పాత్రికేయ వృత్తిలో అతి చిన్న వయస్సులోనే ఎన్నో కథనాలు రాసి సమాజానికి దోహదపడేవిధంగా ఆయన రచనలు చేశారు. అదే విధంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నటుడిగా, రచయితగా, దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. డా.సునీల్ కుమార్ యాంఢ్ర ఇప్పటికే పలు టివి ఛానళ్లు, పలు పత్రికల్లో పాత్రికేయుడిగా వివిధ హెూదాల్లో పనిచేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా డా. సునీల్ కుమార్ యాంఢ్ర మాట్లాడుతూ గ్లోబల్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఫౌండేషన్ ఛైర్మన్ డా. వి.సురేష్ కుమార్ చేస్తున్న సేవకు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం అనంతరం గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ డా. వి.సురేష్ కుమార్ “ఓహెూ” ఓటిటి లోగోను అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ డా. వి. సురేష్ కుమార్ మాట్లాడుతూ చిన్న సినిమా, షార్ట్ ఫిలిమ్స్, కవర్ సాంగ్స్, ప్రైవేట్ ఆడియో వీడియోలు ఓహెూ ఓటిటి ద్వారా రిలీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముప్పిడి హరీష్, కల్చరల్ ఆర్గనైజర్ యలమంచి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్ మిలాప్ కార్యక్రమం



**గుంటూరు జయ జయహే** జమాతే ఇస్లామీ హింద్ గుంటూరు నగర శాఖ ఆధ్వర్యంలో గుంటూరులోని బ్రాడీపేట పదో లైన్ లో గల పెన్షనర్స్ భవన్ నందు ఈద్ మిలాప్ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులువి. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అని ఇక్కడ ఎన్నో మతాలు కలిసిమెలిసి జీవిస్తున్నాయని అలాంటి ఈ దేశంలో ఒక మతం పెత్తనం కోసం కొందరు ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి ప్రయత్నాలను మనమందరం కలిసి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన పటాన్ ఖాసింఖాన్ మాట్లాడుతూ ఈమధ్య జరిగిన పండుగ బక్రీద్ సందేశాన్ని వినిపిస్తూ ప్రపంచంలోని మానవులందరూ ఒకటే అని, వారందరి తల్లిదండ్రులు ఒకటే అని, వారందరి సృష్టికర్త ఒకటే అని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర అధ్యక్షులు యాసీన్, బాపట్ల జమాత్ ఇస్లామీ జిల్లా అధ్యక్షులు సుభాన్, నగర మీడియా ఇంచార్జ్ షేక్ ముస్తఫా కార్యక్రమానికి పర్యవేక్షణగా బాధ్యతలు నిర్వహించగా, అతిథులందరికీ విందు భోజనం ఏర్పాటు చేసి ఈద్ మిలాప్ ఘనంగా నిర్వహించారు.

## ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడిచింది

అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**పాడేరు: జయ జయహే** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలలో ప్రజలకు దగా తప్ప మంచి చేసింది లేదని విమర్శించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదివారం పాడేరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో ఏడాది పాలన వెన్నుపోటు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాదిగా ప్రజలకు దగా చెయ్యటం తప్ప మంచి చేసింది ఏమి లేదని విమర్శించారు. పరిపాలన మొదలు నేటికీ ప్రజలకు, ఉద్యోగస్తులకు, యువకులకు, మహిళలకు నమ్మించి వెన్నుపోటులు తప్ప హామీలు అమలు చేయటం లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మాజీ ఎస్టీసెల్ అధ్యక్షుడు కమ్మిడి అశోక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు నియోజకవర్గం బూత్ ఇంచార్జ్ పాంగి విజయ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు,మరియు హుకుంపేట సర్పంచ్బికుమారి సమీడా వెంకట పూర్ణిమ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు నియోజకవర్గం సోషల్ మీడియా ప్రతినిధి పాంగి నరసింగరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సందడి కొండబాబు మరియు ఎంపీపీ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



**విశాఖపట్నం జయ జయహే** ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు లబ్ధిదారులకు అందజేశారు. సిరిపురం గురజాడ కలక్షేత్రం లో నియోజకవర్గంలోని 24,43,45,49,50,55 వార్డులకు సంబంధించిన వడ్లమురీ దుర్గ కి 20,000/- సంతోషి కుమారి కి 39,046/- గంధం కోటేశ్వరరావు కి 43,584/- టీ అప్పన్న కి 20,000/- అప్పలనాయుడు కీ 1,80,630/- సత్యనారాయణ కి 1,50,000/- రాంబాబు కి 89,462/- రాధ కుమారి కి 61,572/- కల్యాణ్ కుమార్ కి 19,000/- దేవిక కి 1,25,000/- లక్ష్మీనారాయణ కి 10,000/- కీర్తి శ్రీకి 27,650/- లబ్ధిదారులకు అందజేశారు.సుమారు 7,85,944 లక్షల రూపాయల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరు అనారోగ్యం పాలైన హాస్పిటలకు సంబంధించిన ఒరిజినల్ బిల్స్ పెట్టాలని కోరారు. ఇందులో భాగంగా చిలుకూరి పేట ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు,వి ఎం ఆర్ డీ ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్,శ్యామల దీపికా ,బీజేపీ జిల్లా అధ్యక్షులు పరసురామ రాజు , నజీర్ ,జనసేన ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ ఉష కిరణ్ టిడిపి శ్రీనివాస్, కార్పొరేటర్ లు, బిజెపి టిడిపి ,జనసేన పార్టీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## డిసీఎంఎస్ చైర్మన్ శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత



**అనకాపల్లి జయ జయహే** నూతన ఉమ్మడి విశాఖ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ గా కోట్ని బాలాజీ పదవి బాధితులు స్వీకరించిన సందర్భముగా ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసి సాలువ కప్పి అభినందించిన తెలుగు యువత మళ్ళ సంతోష్, అనకాపల్లి టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ ఎస్ భానుచందర్ (అఖి), అనకాపల్లి టి.ఎస్.ఎన్.ఎఫ్ అధ్యక్షులు పిట్ల హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ కార్యాలయంలో ఆటో సోదరులకు యూనిఫామ్ పంపిణి



**విశాఖపట్నం జయ జయహే** దక్షిణ నియోజకవర్గం లో 14 వార్డులో ఆటో స్టాండ్ సోదరులకు ఆదివారం యూనిఫామ్ కాఖి చొక్కాలు సీతంపేటలో గల జనసేన నగర పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణి చేసారు, ఈ కార్యక్రమం లో వంశీకృష్ణ మాట్లాడుతూ విశాఖ సౌత్ నియోజకవర్గం లో జనసేన పార్టీ గెలుపునకు ఆటో సోదరులు అందరు ఎంతో సహాయ సహకారాలు అందించారన్నారు, భవిష్యత్తు లో విశాఖ సౌత్ నియోజకవర్గం లో మరిన్ని సేవ కార్యక్రమాలు చెపడతామని అన్నారు, భవిష్యత్తు లో దక్షిణ నియోజకవర్గాన్ని ఉన్నత నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని డానికి మీ సహాయ సహకారాలు అవసరమని అన్నారు, ఈ కార్యక్రమం లో విశాఖ సౌత్ ఇంచార్జి శివప్రసాద్ రెడ్డి, కార్పొరేటర్లు గోలగాని బుజ్జి, కందుల నాగరాజు, మరియు మాసిపోగు రాజు, దక్షిణ నియోజకవర్గ వార్డ్ అధ్యక్షులు, ఇంచార్జి మరియు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# అమ్మ వందనం తో తమ శాఖకు ప్రమేయం లేదు

**మక్కువ ఎం ఈ ఓ , డి శ్యామ్ సుందరరావు స్పష్టీకరణ**

**అమ్మ కు మంగళం పాడిన వారిపై చర్య తీసుకోవాలి**

**తమ తల్లికి వందనం నగదు తమ తల్లి ఖాతాలోకి జమ చేయాలంటూ పిల్లలు డిమాండ్**

**నేడు జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదు విభాగానికి ఫిర్యాదు**

**మక్కువ , (జయజయహే) :-**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అందిస్తున్న అమ్మకు వందనం కార్యక్రమంతో తమ శాఖకు ఏ విధమైన ప్రమేయం లేదని మక్కువ మండల విద్యాశాఖ అధికారి శ్యామ్ సుందరరావు స్పష్టం చేశారు. మండలంలో శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదే గ్రామంలో నివాసం ఉంటున్న కోమనపల్లి గంగ కు సంబంధించిన ఇద్దరు పిల్లల్లో కొమనాపల్లి కుమారి 5వ తరగతి చదువుతుండగా , కోమనపల్లి తేజేశ్వరరావు మూడవ తరగతి చదువుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన తల్లికి వందనం నగదు ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున, ఇద్దరు పిల్లలకు గాను 26 వేల రూపాయిలు తల్లి కోమనాపల్లి గంగ బ్యాంకు ఎకౌంట్లో జమ కావలసి ఉంది. కానీ ఇద్దరు పిల్లల్లో ఆడపిల్లకు చెందిన అమ్మ వందనం నగదు 13 వేల రూపాయలు మాత్రమే తల్లి కోమనాపల్లి గంగ అకౌంట్లో జమ అయ్యింది. కుమారుడు కోమనపల్లి తేజేశ్వరరావు సంబంధించిన తల్లికి వందనం నగదును 13వేల రూపాయలు తండ్రి కోమనపల్లి సత్యం ఖాతాలో జమయింది. ఈ నేపథ్యంలో ఆదివారము నాడు పలు దినపత్రికల్లో " అమ్మకు మంగళం.. తండ్రికి సంబరం " అన్న శీర్షిక వెలువడింది. ఇందుకు మండల విద్యాశాఖ అధికారి శ్యామ్ సుందరరావు స్పందించి అమ్మకు వందనం కార్యక్రమంతో తమ శాఖకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఏ విధమైన ప్రమేయం లేదని తెలిపారు. ప్రస్తుతం మాత్రం ఆధార్ లింక్ కి సంబంధించి ఆప్షన్ మాత్రం తమ శాఖకు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు .అయితే తల్లికి వందనం పేరుతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న నగదు , ఇక్కడ తల్లి బ్రతికుండగా.. తండ్రి బ్యాంకు ఖాతాలో జమ్మ కావడం విమర్శాత్మకంగా మారింది. తల్లి బ్రతికుండగా , తండ్రి బ్యాంకు అకౌంట్లోకి అమ్మకు వందనం నగదు జమ కావడానికి బాధ్యులు ఎవరన్నది తెలియాల్సి ఉంది. ఇక్కడ మరో విశేషం ఏమిటంటే.? తండ్రి కోమనపల్లి సత్యం గడిచిన ఐదేళ్లగా కుటుంబాన్ని విడిచి వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో కూలి చదివిస్తున్న తల్లి కోమనాపల్లి గంగ అకౌంట్లోకి కాకుండా కుటుంబంతో దూరంగా ఉన్న తండ్రి కోమలపల్లి సత్యం కు సంబంధించిన శ్రీకాకుళం జిల్లా హిరమండలంలో గల ఎస్ బి ఐ అకౌంట్ లో తల్లికి వందనం నగదు జమ కావడంతో ప్రభుత్వ ఆ కుటుంబానికి అందించిన తల్లికి వందనం నగదు ఆ కుటుంబానికి ఆర్థికంగా ఉపయోగపడకపోవడంతో



తల్లితోపాటు పిల్లలు ఆవేదన చెందుతున్నారు. తమ తండ్రి కోమనపల్లి సత్యం అకౌంట్లో జమ అయిన తల్లికి వందనం నగదును , తిరిగి తమ తల్లి బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేయాలని పిల్లల డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు సాలూరులో జరగనున్న జిల్లా కలెక్టర్ వారి ప్రజా ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదు చేయనున్నమని విద్యార్థులతో పాటు కుటుంబ సభ్యులు తెలిపారు.

## డీసీఎంఎస్ చైర్మన్ ను కలిసిన మండల టిడిపి నాయకులు



**దేవరాపల్లి, జయజయహే :** నూతనంగా డీసీఎంఎస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కోట్ని బాలాజీ కి దేవరాపల్లి మండల టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమానికి దేవరాపల్లి మండల టిడిపి నాయకులు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర రావు, పార్టీ మండల అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, మాజీ ప్రధాన కార్యదర్శి శరకాన సూర్యనారాయణ,చల్లా తాతయ్యలు, పెంటకోట అప్పలనాయుడు, కడిమి నాగేశ్వరరావు కలిసి వెళ్లారు. ప్రమాణ స్వీకారం అనంతరం నాయకులు బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎం. అలమండలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



**దేవరాపల్లి, జయజయహే :** మండలంలోని ఎం.అలమండ ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ దాడి జగన్ ఆదివారం శంకుస్థాపన చేశారు. జడ్పీ జనరల్ నిధులు రూ.10 లక్షలతో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు సర్పంచ్ జగన్ తెలిపారు. ఈ పనులను త్వరతగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పంచాడ సింహాచలం నాయుడు, ఎంపీటీసీ పోతల వెంకటరావు, వైసీపీ మండల అధ్యక్షులు బూరె బాబురావు, గ్రామ పెద్దలు యర్రా నరసింహమూర్తి, బండారు ప్రసాదరావు, యామాద్రి పోలీస్, చిన్నం పార్వతి తదితరులు పాల్గొన్నారు.


## గంకల కవిత అప్పారావు యాదవ్ కు వార్డ్ ప్రజలు అభినందనలు

**74 లక్షల రూపాయలతో అందుబాటులోకి రానున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్**




**విశాఖపట్నం జయ జయహే జీవీఎంసీ 48వ వార్డును** అభివృద్ధి పథంలో వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ అభివృద్ధి పదంలో ముందుకు నడిపిస్తున్నారని వార్డు ప్రజలు అభినందనలు వెల్లువెత్తుతున్నారు.జీవీఎంసీ 48వ వార్డు ఇందిరానగర్ - 1,జై భారత్ నగర్ లో సుమారు 2000 మంది ప్రజలకు ఒకేసారి వివాహాది శుభకార్యాలు చేసుకునే విధంగా మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు యాదవ్ తెలిపారు. 48వ వార్డులో గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంతో వార్డు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వార్డులో ప్రజలకు శుభకార్యాలు నిమిత్తం ఫంక్షన్ హాలు లేకపోవడంతో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లక్షల రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుందని, వార్డులో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టాలని ఫిర్యాదు అందిందని,ఈ ఫిర్యాదు పై జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించి 74 లక్షల రూపాయలతో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో బౌండరీహాల్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, త్వరలో రెండంతస్తుల మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణం చేపడతామని,భవనం నిర్మాణం చేపట్టిన తర్వాత పేద ప్రజలు ఉచితంగా ఇక్కడ శుభకార్యాలు నిర్వహించుకోవచ్చని, రాత్రిపూట ఈ ప్రాంత వాసులు వాహనాలను ఇక్కడ పార్కింగ్ చేసుకుని దొంగతనాలకు గురికాకుండా జాగ్రత్తలు పడవచ్చని సూచించారు.ఇందులో భాగంగా వార్డులో పలుచోట్ల పర్యటన చేసి అకాల వర్షాలు పడుతుండడంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని పిలుపునిచ్చారు. కొన్నిచోట్ల వీధి దీపాలు వెలగడం లేదని, మరికొన్ని చోట్ల కాలువలు మరమ్మత్తులకు గురయ్యాయని ప్రజలు ఫిర్యాదు అందించారు. తక్షణమే జీవీఎంసీ అధికారులతో సంప్రదించి మరమ్మత్తు పనులు చేపడతామని గంకల హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆదివారం ఇంద్రానగర్ - 1,జై భారత్ నగర్ గ్రామస్తులు, వార్డు ప్రజలు అభిమానులు గంకల కవిత అప్పారావు యాదవ్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.వార్డు ప్రజల సంవత్సరాల నాటి కోరికను తీర్చిన గంకల కవిత అప్పారావు యాదవ్ కు ప్రజలు అభినందనలు తెలిపారు. వార్డులో ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని గంకల పేర్కొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**చోడవరం,జయ జయహే** ఆపత్కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం సహాయనిధి నుంచి అందిస్తున్న సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగపరచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు విజ్ఞప్తి చేశారు. ఆదివారం చోడవరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన నియోజకవర్గంలో గల పలువురు లబ్ధిదారులకు నాలుగు లక్షల 81 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వారిలో చోడవరం లో లక్ష్మీదేవి పేట వీధి కి చెందిన నాగిరెడ్డి వరాహ మూర్తి 38,727 రూపాయలు, జన్నవరం గ్రామానికి చెందిన గుమ్మాల దేముడులో 65,811 రూపాయలు, రావికమతం కి చెందిన బలిజి పోర్నీష్ 2,59,076 కు రూపాయలు, నరసాపురానికి చెందిన అల్లు రాజశేఖర్ 42,461 5) పిల్ల బుల్లమ్మ కి 74,966 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం








**భీమిలి ఎమ్మెల్యే గంటా**

**పద్మనాభం, జయ జయహే జూన్ 15:** అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ. 20 వేల ఆర్థిక సాయాన్ని అందించడం ద్వారా రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలబడుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ నెలలో రెండు ప్రధానమైన సూపర్ సిక్స్ హామీలు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలు చేస్తున్నామని తెలిపారు. పద్మనాభంలో ఆదివారం వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన ఏరువాక కార్యక్రమంలో పూజలు చేసి నాగలితో అరక దున్నారు. రూ. 32 లక్షలతో నిర్మించిన పద్మనాభం మండల సమావేశ మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులకు రాయితీపై విత్తనాలు అందజేసే సమావేశంలో మాట్లాడారు. భీమిలి నియోజకవర్గంలో 14,731 మంది అర్హులైన రైతులకు రూ.20 కోట్లు అన్నదాత సుఖీభవ పథకం కింద చెల్లించనున్నట్టు వెల్లడించారు. తాను కూడా సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చానని, విత్తనం నాటిన దగ్గర్నుంచి పంట చేతికి వచ్చే వరకు రైతు అనుభవించే కష్టం, నష్టం తనకు బాగా తెలుసునన్నారు. అన్నం పెట్టే రైతన్నకు ఎంత చేసినా తక్కువేనని చెబుతూ.. ఈ ఏడాది ప్రకృతి కరుణించి అంచనాలకు మించి పంటలు రైతన్నల చేతికి అందాలని ఆకాంక్షించారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లోని ఇనాం గ్రామాల్లోని రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించేలా చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి రూ.15 వేల చొప్పున తల్లికి వందనం కింద అకౌంట్ లో వేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయంలో కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా ఒకరికే పథకాన్ని అందించారని విమర్శించారు. వ్యవసాయ శాఖ ఏడీ విజయ్ ప్రసాద్, కూటమి నాయకులు పంచకర్ల సందీప్, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, కసిరెడ్డి దామోదరరావు, గాడు వెంకటప్పడు, తాత్రాజు అప్పారావు, శాఖారి శ్రీనివాస్, మొకర అప్పలనాయుడు, భవాని, కంటుబోతు లక్ష్మి, పద్మనాభం ఎంపీపీ రాంబాబు, సర్పంచ్ టి.పాప తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన పద్మనాభం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. సాధ్యమైనంత త్వరగా పార్టీ కార్యాలయ నిర్మాణం పూర్తి చేయాలని మండల నాయకులకు సూచించారు. భవన నిర్మాణ డిజైన్లు సిద్ధం చేయాలన్నారు. రూ.1.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన జీవీఎంసీ 15 వ వార్డులో లక్ష్మీ నరసింహ నగర్, బల్లంకి ప్రాంతాల్లో రూ.1.15 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రిటైనింగ్ వాల్, మంచినీటి సరఫరా పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్, వార్డు అధ్యక్షుడరు బుగత సత్యనారాయణ, కూటమి నాయకులు ఎడ్ల కళావతి, మళ్ల రవి, నరసింగరావు, బోని సూరిబాబు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అధికార దుర్వినియోగం సామాజిక న్యాయానికి అడ్డుగోడ


**సహేతుకమైన ప్రశ్నలతో మార్పు సాధ్యం**

**కాంద్రేగుల వెంకటరమణ స్పష్టీకరణ**



**అనకాపల్లి జయ జయహే :** బాధ్యత, విషయ పరిజ్ఞానంతో సరైన ప్రశ్నలు సంధిస్తే ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, అధికార దుర్వినియోగం తగ్గుతుందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు, ఆర్టీఐ, వినియోగదారుల రక్షణ చట్టాల రాష్ట్ర అవార్డుగ్రహీత కాంద్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. గ్రీన్ క్లబ్ 11వ వార్షికోత్సవం సందర్భంగా 'సామాజిక సమస్యలు పరిష్కార మార్గాలు, ఆన్లైన్ వేదికలు' అంశంపై శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఆదివారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ సేవలు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్యం, విషయ పరిజ్ఞానం అవసరమని, ప్రభుత్వ శాఖల సేవలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. పౌరుల హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వ సిటిజన్ చార్టర్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రతి శాఖ నిర్దేశిత గడువులో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఏ సేవ ఎంత కాలంలో జరగాలి అని చార్టర్లలో స్పష్టత ఉందన్నారు. అధికార దుర్వినియోగం సామాజిక న్యాయానికి అడ్డుగోడగా నిలుస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సమస్యల పరిష్కారానికి ప్రజల భాగస్వామ్యం అత్యవసరమన్నారు. గ్రామీణ ప్రజలు డిజిటల్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కాంద్రేగుల వెంకటరమణ హితవు పలికారు. అధికారులను ఎదుర్కొనగల ధైర్యం, చట్టాలపై అవగాహన కలిగి ప్రజలు ఉండాలని పిలుపునిచ్చారు. న్యాయపరమైన చర్యలు కంటే ముందు సమస్యల పరిష్కారానికి ఆన్లైన్ ఫిర్యాదు మాధ్యమాలను ఉపయోగించుకోవాలన్నారు. సామూహిక చైతన్యంతో సామాజిక సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని, తుపాకీతో కాలిస్తే చావడం లేదా చంపడం మాత్రమే జరుగుతుందని, ఒక ప్రశ్న కోట్లాది మందిని ఆలోచింపజేస్తుందని కాంద్రేగుల వెంకటరమణ స్పష్టం చేశారు. ఆర్టీఐ, వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాలు, రాష్ట్ర స్థాయిలో పీజీఆర్ఎస్ (మీ కోసం), కేంద్ర స్థాయిలో సీపీగ్రామ్స్ ద్వారా పౌరులు తమ సమస్యలను ఆన్లైన్‌లో నమోదు చేసి పరిష్కారం పొందు విధానం, అధికారులు తమ అధికారాలను దుర్వినియోగం చేసినపుడు తీసుకోవలసిన చర్యలు, ఫిర్యాదు ప్రక్రియలపై అవగాహన, ప్రతి ప్రభుత్వ శాఖ ప్రజలకు అందించాల్సిన సేవలు, కాల పరిమితులు, బాధ్యతలకు సంబంధించిన సిటిజన్ చార్టర్లు, వివిధ సమస్యల పరిష్కారం కోసం సేవలందిస్తున్న ఆన్లైన్ వేదికలు, ఫిర్యాదులను మొబైల్, కంప్యూటర్ ద్వారా ఎలా నమోదు చేయాలో, ఏ వేదికలు ఉపయోగించాలో, ప్రయోజనాలు, ప్రాముఖ్యతలను కాంద్రేగుల వెంకటరమణ సమగ్రంగా వివరించారు. ఫేస్‌బుక్, ట్విట్టర్ వేదికల్లో ప్రజలు సమస్యలు ప్రజెంట్ చేయడంపై చర్చించారు. మిస్డ్ కాల్, వాట్సాప్ సేవల ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని కాంద్రేగుల వెంకటరమణ చెప్పారు. గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రొగ్రాం కో ఆర్డినేటర్ కాంద్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), క్లబ్ ప్రతినిధులు పెంటకోట ఉమా మహేశ్వరరావు, బీరా వినోద్‌కుమార్, రావూరి అనిత, నైశెట్టి సత్తిబాబు, యల్లపు సూరిఅప్పారావు, మాణిక్యం ఆనంద్, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రేషన్ డీలర్లు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం కాంద్రేగుల వెంకటరమణను గ్రీన్ క్లబ్ ఘనంగా సత్కరించింది.

## ప్రసిద్ధ మస్జిద్ నుంచి 8 స్టీల్ వాటర్ ట్యాపులు దొంగిలింపు




**విశాఖపట్నం జయ జయహే** యం వి పి కాలనీలోని ప్రసిద్ధ మస్జిద్ ప్రాంగణంలో జూన్ 13వ తేదీ మధ్యాహ్నం సుమారు 4:30 గంటల సమయంలో పగలు మస్జిద్ నుంచి వజు కోసం ఉపయోగించే ఎనిమిది స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ ట్యాపులను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించిన ఘటన కలకలం రేపుతోంది. ఈ ఘటనపై మస్జిద్ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా కేసు నమోదు చేశారు. మస్తీద్ లో జరిగిన దొంగతనంపై యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేసింది. స్థానికులు అప్రమత్తంగా ఉండాలని, ఈ ఘటనపై ఎవరైనా సమాచారం తెలిసిన వారు ముందుకు వచ్చి సహకరించాలని కోరుతున్నారు. ఈ సంఘటన పై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

## తైక్వాండో లో బ్లాక్ బెల్ట్ లు సాధించిన క్రీడాకారులుకి అభినందన



**చోడవరం జయ జయహే** చోడవరం హైస్కూల్ మైదానంలో ఆదివారం జరిగిన తైక్వాండో క్లాస్ లో తైక్వాండో కలర్ బెల్ట్, బ్లాక్ బెల్ట్ పోటిలో అర్హత సాధించిన క్రీడాకారులకు అభినందన కార్యక్రమం జరిగింది.ఫిబ్రవరి 14, 15 వ తేది లో విశాఖపట్నం లో తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ నేషనల్ రిఫరీ, బ్లాక్ బెల్ట్ టెస్ట్ పోటిలు నిర్వహించారు. ఈ పోటీలలో విశాఖపట్నం జిల్లా చోడవరానికి చెందిన క్రీడాకారులు డి జాన్ మార్క్ సాగర్,యమ్ హేమ శ్రీ, జి వి శశి వర్ధన్ కుమార్, వి జెస్సికా రోజిలి,సి హెచ్ వెంకటేష్, సంతోషి కుమారి( రిఫరీ), వి ఇసిత శారదా, గండి రిషిత,రాఘవ, జయంత్ లు తైక్వాండో బ్లాక్ బెల్ట్ పోటిలలో అర్హత సాధించారు. వారికి ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు టి హర్ష వర్ధన్ ప్రసాద్ ధృవ పత్రాలు అందించి, అభినందనలు తెలియజేశారనీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పల్లం మురళీకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింహాచలం, సీనియర్ కోచ్ లు కె ప్రదీప్ కుమార్, శేఖర్, అర్రెపు శ్రీనివాసరావు, కోచ్ గండి శేఖర్ బాబు లు పాల్గొన్నారు.

## సీఎం సమావేశ ఏర్పాట్లు పర్యవేక్షించిన గంటా



**మధురవాడ, జయ జయహే జూన్ 15:** సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొనే పార్టీ కార్యకర్తల సమావేశ ఏర్పాట్లను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం పర్యవేక్షించారు. పి.ఎం.పాలెంలోని వైజాగ్ కన్వెన్షన్ లో సోమవారం మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు పాల్గొనున్న విషయం విదితమే. సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తో కలిసి సభా వేదిక.. సభా ప్రాంగణం.. పార్కింగ్.. తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. సీఎంకు ఘనంగా స్వాగతం చెప్పడానికి కార్యకర్తలు, నాయకులు రావాలని గంటా సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె.సంగీత్ మాధుర్, ఏసీపీ అప్పలరాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, టీడీపీ నాయకులు పిల్లా వెంకట్రావు, నాగోతి సత్యనారాయణ, లొడగల రామ్మోహన్, గరే గుర్నాథ్, అచ్యుతరావు, బి.ఆర్.బి. నాయుడు, లొడగల జానకిరామ్, మహంతి శివాజి తదితరులు పాల్గొన్నారు.

# 'దేవర 2' కోసం వెయిట్ చేస్తున్న.. కొరటాల శివకి ఎన్టీఆర్ స్పెషల్ బర్త్‌డే విషెస్



అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్, దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం దేవర. సముద్రంపై ఆధారపడిన ప్రజల జీవితాలపై వచ్చిన ఈ చిత్రం గతేడాది విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్న విషయం తెలిసిందే. త్వరలోనే ఈ సినిమా పట్టాలెక్కనుంది. ఇదిలావుంటే నేడు ఈ చిత్ర దర్శకుడు కొరటాల శివ పుట్టినరోజు కావడంతో ఆయనకు పలువురు సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా ఎన్టీఆర్ కూడా శివకి బర్త్‌డే విషెస్ తెలిపాడు. పుట్టినరోజు శుభాకాంక్షలు శివ!. మాట్లాడకుండానే, మౌనంగానే తన బలాన్ని చూపించే సినిమా మేకర్ మీరు. మీరు మరెన్నో స్ఫూర్తిదాయకమైన కథలను తీయాలని, మాకు గుర్తుండిపోయే మరెన్నో మంచి క్షణాలను ఇవ్వాలని కోరుకుంటున్నాను. దేవర 2తో మళ్ళీ మీతో కలిసి ప్రయాణం చేయడానికి వేచి చూడలేకపోతున్నాను అంటూ ఎన్టీఆర్ రాసుకోచ్చాడు.




# అలా అయితే తొలి సీన్‌లో మిమ్మల్ని వేసేస్తా

టాలీవుడ్ నుంచి త్వరలో రాబోతున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'కన్నప్ప'. ఇదివరకే ప్రమోషన్స్ చేస్తున్నారు. శనివారం సాయంత్రం కొచ్చిలో.. నటుడు మోహన్ లాల్ చేతుల మీదగా ట్రైలర్ రిలీజ్ చేశారు. దీనికి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. అయితే ఇదే ఈవెంట్‌లో మోహన్ లాల్–మోహన్ బాబు మధ్య ఫన్నీ సంభాషణ జరిగింది. అలానే మోహన్ బాబు ఓ పెద్ద కోరికని బయటపెట్టారు. ఇప్పుడు ఇవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'కన్నప్ప'లో మలయాళ సూపర్‌స్టార్ మోహన్ లాల్ అతిథి పాత్ర పోషించారు. ఈ క్రమంలోనే తాజాగా కొచ్చిలో ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనే మోహన్ లాల్ మాట్లాడుతుండగా.. మీ సినిమాలో తాను విలన్ చేస్తానని మోహన్ బాబుతో అన్నాడు. బదులుగా మీ మూవీలో తాను విలన్‌గా మోహన్ బాబు చెప్పుకొచ్చాడు. అలా అయితే తొలి సీన్‌లో మిమ్మల్ని కాల్చి పడేస్తానని మోహన్ లాల్ అనేసరికి స్టేజీపై ఉన్నవాళ్లంతా నవ్వుకున్నారు. మరోవైపు ఇదే వేడుకలో మాట్లాడిన మోహన్ బాబు.. కేరళలో 'తుడరుమ్' చిత్రాన్ని 'కన్నప్ప' అధిగమించాలని తాను కోరుకుంటున్నట్లు మోహన్ బాబు తన మనసులో మాట బయటపెట్టారు. ఆ మూవీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ 'కన్నప్ప'కు రావాలని తాను అనుకుంటున్నట్లు మోహన్ బాబు చెప్పుకొచ్చారు. ఏప్రిల్ చివర్లో రిలీజైన మోహన్ లాల్ 'తుడరుమ్'.. మలయాళంలో ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. కేవలం కేరళలోనే రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. మరి మోహన్ బాబు చాలా పెద్దగా ఆశపడుతున్నారు. చూద్దాం మరి ఆయన కోరిక నెరవేరుతుందో లేదో?

# ఒక్క సినిమాకు రూ.10 కోట్లు.. ఇండస్ట్రీలో తోపు మ్యూజిక్ డైరెక్టర్

దక్షిణాది చిత్రపరిశ్రమలో అతడు తోపు మ్యూజిక్ డైరెక్టర్. ఇండస్ట్రీలోనే ఎన్నో సూపర్ హిట్ చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించారు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో పలు చిత్రాలకు బ్లాక్ బస్టర్ హిట్ సాంగ్స్ అందించారు. అతడు అందించిన పాటలు, బీజీఎం యూట్యూబ్ లో దూసుకుపోతున్నాయి. ప్రస్తుతం ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం తీసుకునే మ్యూజిక్ డైరెక్టర్ అతడు. ఈమధ్య కాలంలో అతడి పేరు నెట్టింట తెగ మారుమోగుతుంది. ఇంతకీ అతడు ఎవరో తెలుసా.. ? జైలర్, పెట్ట, మాస్టర్, విక్రమ్ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తమిళ సినిమాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన టాప్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్. ఇటీవల %హ=న% సీఈవో కావ్య మారన్ తో పెళ్లంటూ వార్తలలో ఆయన పేరు తెగ చక్కర్లు కొడుతుంది. అనిరుధ్ రవిచంద్రన్.. మ్యూజిక్ పరంగానే కాదు.. ఎక్కువగా ప్రేమకథలతో వార్తలలో నిలుస్తుంటారు. నివేదికల ప్రకారం..2023లో షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమా కోసం రూ.10 కోట్లు పారితోషికం తీసుకున్నాడు. రెహమాన్ రెమ్యునరేషన్ రూ.8 కోట్లు ఉండగా..ఇప్పుడు టాప్ స్థానంలో అనిరుధ్ నిలిచాడు. ఒక్కో సినిమాకు రూ.10 నుంచి 12 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటాడు అనిరుధ్. అలాగే నివేదికల ప్రకారం అతడి ఆస్తులు రూ.50 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఇదిలా ఉంటే అనిరుధ్ వయసు కేవలం 34 సంవత్సరాలు మాత్రమే. గత నాలుగు రోజులుగా అనిరుధ్ పేరు నెట్టింట మారుమోగుతుంది. కళానిధి మారన్ కూతురు కావ్య మారన్ తో అనిరుధ్ ప్రేమలో ఉన్నారని.. త్వరలోనే వీరిద్దరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ ప్రచారం నడుస్తుంది. అయితే తాజాగా ఈ రూమర్స్ పై స్పందించిన అనిరుధ్.. తన గురించి రూమర్స్ ప్రచారం చేయడం ఆపాలంటూ ట్వీట్ చేశారు. ఇక ఈ వార్తలపై కావ్య మారన్ ఇంకా స్పందించలేదు.



# అవార్డు వేడుకలకు మిస్ అవ్వొద్దు - చిత్ర పరిశ్రమకు దిల్ రాజు సూచన



హైదరాబాద్: ప్రభుత్వాలు నిర్వహించే సినిమా వేడుకకు తప్పనిసరిగా హాజరుకావాలని చిత్ర పరిశ్రమకు ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు సూచించారు. 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' ప్రదానోత్సవం శనివారం జరిగిన సంగతి తెలిసిందే. ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పేందుకు దిల్ రాజు తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. 'తెలంగాణ గద్దర్ అవార్డుల వేడుక నిన్న గ్రాండ్‌గా జరిగింది. ఆ విషయంలో ఆనందంగా ఉంది. దాని కోసం ఆరు నెలలుగా వర్క్ చేశాం. ఈ పురస్కారాలకు సంబంధించి కొన్ని నియమ, నిబంధనలు ఉన్నాయి. ముందుగా 2024 చిత్రాలకే అవార్డులు ఇవ్వాలన్నది ప్లాన్. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన ఏడాది నుంచీ ఇస్తే బాగుంటుందని పలువురు సూచించారు. ఆ మేరకు ఓ కమిటీ ఏర్పాటైంది. 2014 నుంచి 2023 వరకూ ఏడాదికి మూడు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేయడం కష్టమైన పని. వేడుకలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు. సీఎం ఒక గంట కేటాయించారు. కానీ, ప్రోగ్రామ్ ప్లానింగ్ నాలుగున్నర గంటలుగా ఉంది. అందుకే రేవంత్ గారు వేడుకకు వచ్చాక.. పరిస్థితి వివరించి, ఇంకా ఎక్కువ సమయం ఉండాలని వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేశా. 'ఎంతసేపు ఉండాలి?' అని అడిగారు. పూర్తయ్యే వరకూ ఉంటే చాలా హ్యాపీ సర్ అని చెప్పా. అలా 2:15 గంటల పాటు అక్కడ ఉన్నారు. సీఎం చేతుల మీదుగా అవార్డులను అందుకున్న వారంతా చాలా ఆనందంగా ఉన్నారు. ఈ పురస్కారాల వేడుక విషయంలో మాకు మార్గనిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు" "త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అవార్డులు ఇస్తుంది. ప్రభుత్వం నుంచి అవార్డులు వస్తున్నాయంటే.. చాలా జాగ్రత్తగా వాటిని స్వీకరించాలి. ఎక్కడున్నా, షూటింగ్‌తో బిజీగా ఉన్నా రావాలి. ప్రభుత్వంతో ప్రయాణించాల్సిన బాధ్యత సినిమా వారందరిదీ. ఇకపై ప్రభుత్వం తరఫున అవార్డుల వేడుక ప్రకటన వచ్చినప్పుడు.. మీ డైరీల్లో నోట్ చేసుకుని, మీకు వచ్చిన అవార్డు తప్పకుండా స్వీకరించండి. చిత్ర పరిశ్రమకు ఇది నా విజ్ఞప్తి. అందరూ అర్థం చేసుకుంటారని అనుకుంటున్నా" అని పేర్కొన్నారు. వేడుకకు హాజరై, విజయవంతం చేసిన వారందరికీ ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ ధన్యవాదాలు తెలిపారు.



# మగవాడి ప్రేమకి సాక్ష్యాలుగా పాలరాతి సౌధాలు.. ఆడదాని ప్రేమకి ఏమున్నాయి?

కొందరు దర్శకులు ఒకే మూసలో సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడుతున్నారు. కాని కొందరు మాత్రం ఫీల్ గుడ్ మూవీస్‌తో ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తున్నారు. స్వచ్ఛమైన ప్రేమ కథల్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తూ ఎమోషన్స్‌తో కూడుకున్న సన్నివేశాలతో ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తున్నారు. తాజాగా ఫణీంద్ర నర్సెట్టి ఓ అందమైన, భావోద్వేగంతో కూడిన ప్రేమ కథను ప్రేక్షకులకి అందించే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఈ దర్శకుడు మధురం షార్ట్ ఫిల్మ్, మను చిత్రాలతో రైటర్‌గా మంచి పేరు తెచ్చుకున్నాడు. చాలా గ్యాప్ తరువాత ' 8 వసంతాలు ' అనే సినిమాను తీశారు. ఈ చిత్రం జూన్ 20న రాబోతోంది. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే వదిలిన టీజర్, పోస్టర్, పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తాజాగా ట్రైలర్ విడుదల కాగా, చూస్తుంటే ఇది.. అమ్మాయి ప్రేమ కథలో నుండి తీసిన సినిమాగా అర్థమవుతుంది. అమ్మాయి వేదన, ఆమె బాధ అన్నింటిని చిత్రంలో చక్కగా చూపించనున్నట్టు తెలుస్తుంది. ట్రైలర్ మాత్రం ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంది. డైలాగ్స్ మాత్రం నేరుగా గుండెల్లో గుచ్చుకుంటున్నాయి. 'చూడమ్మా ఆడవాళ్లు నిప్పు పట్టకూడదు.. అంత్యక్రియలకు వాళ్లు పనికి రారు'..'ఆడవాళ్లు పనికి రారా పేగు పంచి ప్రాణం పోయగలిగిన మేము.. చితి ముట్టించి మోక్షం ఇప్పించలేమా?'.. 'నా ఆనందాన్ని, మిమ్మల్ని సొంతం చేసుకోవాలనే ఆలోచనలో కాకుండా మీరు ఎదురుగా ఉన్నప్పటి క్షణాల్ని ఆస్వాధించడంలో వెతుక్కున్నా'.. 'ప్రేమ.. జీవితంలో ఒక దశ మాత్రమే.. అదే దిశ కాదు'..'మగాడి ప్రేమకి సాక్ష్యాలుగా పాలరాతి సౌధాలు, భాగ్య నగరాలున్నాయి.. ఆడదాని ప్రేమకేమున్నాయి.. మనసులోనే సమాధి చేసుకున్న జ్ఞాపకాలు తప్పా'.. అనే డైలాగ్స్ సినిమాలోని డెప్త్ ఎలా ఉందో తెలియజేస్తుంది. మార్షల్ ఆర్ట్స్ కాన్సెప్ట్, న్యూ ఏజ్ రొమాంటిక్ డ్రామా చిత్రంలో రవితేజ దుగ్గిరాల , హను రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించారు. హృద్యమైన పదాలతో సినిమా ఎలా ఉండబోతుందనే విషయాన్ని ట్రైలర్ ద్వారా చెప్పకనే చెప్పినట్టు అర్థమవుతోంది.

# హీరోయిన్ నివేదాను సడన్‌గా ఇలా చూసేసరికి

ఇండస్ట్రీలో అవకాశాలు దక్కించుకోవాలంటే హీరోయిన్లు.. టాలెంట్‌తో పాటు ఫిజిక్ కూడా మెంటైన్ చేయాల్సి ఉంటుంది. అయితే కొందరు బ్యూటీస్ మాత్రం గ్లామర్‌ని నమ్ముకోకుండా యాక్టింగ్‌తో అలరిస్తూ ఉంటారు. నటనకు స్కోప్ ఉండే మూవీస్ చేస్తుంటారు. అలాంటి వాళ్లలో నివేదా థామస్ ఒకరు. తాజాగా గద్దర్ అవార్డుల్లో కనిపించిన ఈమె.. అందరికీ ఓ రకంగా షాకిచ్చింది. ఎందుకంటే చాలా మారిపోయింది. కేరళకు చెందిన నివేదా థామస్.. కుటుంబంతో కలిసి చెన్నైలో ఉంటుంది. బాలనటిగానే పలు సినిమాలు చేసిన నివేదా.. 2016లో వచ్చిన నాని 'జెంటిల్‌మేన్' మూవీత తెలుగులోకి హీరోయిన్‌గా పరిచయమైంది. అనంతరం నిన్ను కోరి, జై లవకుశ, 118, బ్రోచేవారెవరురా, వి, వకీల్ సాబ్ తదితర చిత్రాల్లో నటించింది. చివరగా '35: ఇది చిన్న కథ కాదు'లో ప్రధాన పాత్ర పోషించింది. ఈ మూవీకే ఉత్తమ నటిగా ఈమెని గద్దర్ అవార్డ్ వరించింది. తాజాగా శనివారం రాత్రి హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం జరగ్గా.. నివేదా థామస్ కూడా హాజరైంది. కానీ పూర్తిగా చబ్బీగా కనిపించి అందరికీ షాకిచ్చింది. ఈమెని చూసి ఏంటి నివేదా ఇలా మారిపోయింది అని మాట్లాడుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతానికైతే నివేదా చేతిలో కొత్త సినిమాలేం లేవు. మరి నివేదా ఇంతలా మారిపోవడానికి వేరే ఏదైనా కారణముందా? అనేది తెలియాల్సి ఉంది.



Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com